మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
మంగళవారం
18-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 193
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, మంగళవారం, తిథి : పాడ్యమి తె.12.01 వరకు, నక్షత్రం: పుష్యమి, తె :05.11 వరకు, వర్జ్యం: మ.02.07-03.54 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.29-09.21 వరకు, రాహుకాలం: మ.03.36-05.13 వరకు



స్పేస్ క్రాఫ్ట్ కక్ష్య పెంపు

చంద్రయాన్-3 విజయవంతం

2

కొత్త విధానాలను అన్వేషించాలి

ఆదాయాన్ని ఆర్జించే విభాగాలు..
జిల్లాకలెక్టర్ల భాగస్వామ్యాన్ని పెంచాలి: సీఎం

ఆదాయ వనరులు పెంచేలా చేయాలి
ఆయా శాఖల్లో అధునాతన పద్ధతులు అవలంబించాలి
లిక్కర్, మైనింగ్ ఆదాయం పెరిగిందన్న అధికారులు
నాటుసారా తయారీ చేస్తున్న కుటుంబాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: సీఎం
ఆదాయ శాఖలపై సీఎం జగన్ ఉన్నతస్థాయి సమీక్ష

అమరావతి, జూలై 17 (మనం న్యూస్):

ఆదాయాలు ఆర్జించేశాఖలు ఆధునిక పద్ధతులు అవలంబించడంతో పాటు నిరంతరంగా ఆదాయాలు పెంచుకునే ప్రయత్నాలు చేయాలని సీఎం జగన్ సూచించారు. ఆదాయాన్ని ఆర్జించే విభాగాలు.. జిల్లాకలెక్టర్ల భాగస్వామ్యాన్ని పెంచాలని సీఎం అన్నారు. క్రమం తప్పకుండా వారితో సమీక్షలు నిర్వహించాలన్నారు. ఆదాయాలు పెంచుకునే విధానాలపై వారికి కూడా అవగాహన కల్పించాలన్నారు. ఆదాయాన్నిచ్చే శాఖలపై సీఎం వైయస్.జగన్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఆదాయాలు, రాబుడులపై ఆరా తీసారు. ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలు అధ్యయనం చేయాలన్నారు. గతంలో గనులు, ఖనిజాలు శాఖ, ఏపీఎండీసీ నుంచి వచ్చే ఆదాయాలుకు, తమ ప్రభుత్వం వచ్చాక వస్తున్న ఆదాయాల్లో భారీ వ్యత్యాసం ..మిగతా 2లో

విద్య శక్తివంతమైన ఆయుధం

విజయనగర్ లా కాలేజ్ లో లైబ్రరీ, మూట్ కోర్ట్ ఆదనపు భవన నిర్మాణాలకు శంకుస్థాపన
ఎస్కేయూ స్నాతకోత్సవంలో పాల్గొన్న గవర్నర్ నజీర్

అనంతపురం, జూలై 17, (మనం న్యూస్ ప్రతినిధి) : అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల శ్రీ విజయనగర్ కాలేజ్ ఆఫ్ లా పీజీ స్టడీస్‌కు సంబంధించి లైబ్రరీ, మూట్ కోర్ట్ ఆదనవు భవన నిర్మాణాలకు సోమవారం మధ్యాహ్నం గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు, సిబ్బంది రాష్ట్ర గవర్నర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం అయన కళాశాల ఆడిటోరియంకు చేరుకున్నారు. కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో గవర్నర్‌కు గజమాలతో ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ నజీర్ మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎన్ని సవాళ్లు ఉన్నాయో.. అన్ని అవకాశాలు ఉన్నాయి. విద్య శక్తివంతమైన ఆయుధం అన్న విషయం మరిచిపోవద్దు. కృషి, పట్టుదల, సృజనాత్మకత ఉంటే ఏదైనా సాధించవచ్చు. విద్యార్థులు ఎప్పుడూ సానుకూల దృక్పథంతో ఉండాలి. కేంద్రం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యావిధానం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అక్కడి ..మిగతా 2లో

తొలి రోజు భేటీ ముగిసింది

బెంగళూరులో ముగిసిన విపక్ష నేతల భేటీ..
శరద్ పవార్ గైర్హాజరుపై ఊహాగానాలు!
నేడు మళ్లీ సమావేశం
మహారాష్ట్రలోని ఎన్సీపీలో తిరుగుబాటు, బెంగాల్లో పంచాయతీ ఎన్నికల్లో హింసకు టీఎంసీనే కారణమంటూ కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు ఆరోపణ

2

ఎన్డీయే పరిధి పెరిగింది

బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన ఆదర్శ కూటమి
ఎన్డీయే భేటీకి 38 పార్టీలు హాజరవుతున్నాయ్
యూపీయేకు నాయకుడే కాదు.. నిర్ణయాలు తీసుకొనే శక్తి కూడా లేదు : జేపీ నడ్డా

2

మనీలాండరింగ్ కేసు..

ఈడీ అదుపులో తమిళనాడు మంత్రి

2

ఎన్నికల ప్రచారంలో ఈడీ..

విపక్షాలను విడగొట్టేందుకు మోదీ ప్రభుత్వం రాసిన స్క్రిప్ట్
స్టాలిన్ ఘాటు వ్యాఖ్యలు

2

తప్పుల మీద తప్పులు

పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ
విభజన చట్టం హామీల అమలులో వైసీపీ ఘోర వైఫల్యం
వైసీపీకి అప్పులు తేవడంలో ఉన్న శ్రద్ధ.. హక్కుల సాధనపై లేదు
విధ్వంసక పాలన, శాంతిభద్రతలపై పార్లమెంటులో గళమెత్తండి
పోలవరంపై ప్రభుత్వ తప్పిదాలను కేంద్రం దృష్టికి తేవాలి : టీడీపీ అధినేత చంద్రబాబు

అమరావతి, జూలై 17 (మనం న్యూస్): వైసీపీ ప్రభుత్వానికి అప్పులు తెచ్చుకోవడంలో ఉన్న శ్రద్ధ హక్కులు సాధించడంలో లేదని టీడీపీ అధినేత చంద్రబాబు మండిపడ్డారు. విభజన చట్టం హామీల అమలు ద్వారా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పదేళ్ల రాష్ట్ర విభజనచట్ట ..మిగతా 2లో

వినూత్న పథకాలతో సామాన్యులకు విద్య

బాలికల సర్వతోముఖాభివృద్ధికి కస్తూరిబా స్కూళ్ల కృషి
విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు

2

కేజీబీవీల్లో కొత్తగా 1,543 మందికి నియామక పత్రాలు
మంత్రి బొత్స ఆధ్వర్యంలో కార్యక్రమం

ఆస్ట్రేలియా బీచ్‌లో మిస్టరీ వస్తువు..

చంద్రయాన్-3 ప్రయోగానికి సంబంధించిందేనా?

కాన్‌బెర్రి, జూలై 17 : ఆస్ట్రేలియా బీచ్‌లో ఒక మిస్టరీ వస్తువు కనిపించింది. అయితే చంద్రయాన్-3 ప్రయోగానికి సంబంధించిందేనా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పశ్చిమ ఆస్ట్రేలియాలోని జురియన్ బే సమీపంలోని బీచ్లో రాకెట్ శకలాలకు సంబంధించిన వస్తువు మాదిరిగా ఒకటి కనిపించింది. సముద్రం నుంచి ఒడ్డుకు కొట్టుకువచ్చిన ఆ వస్తువు ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటున్నది. భారత్ ఇటీవల ప్రయోగించిన చంద్రయాన్-3 ప్రయోగానికి సంబంధించిన ఎల్వీఎం రాకెట్ తుది శకలాలుగా అనుమానిస్తున్నారు. చంద్రయాన్-3ను ఎల్వీఎం రాకెట్ నింగిలోకి మోసుకెళ్లిన దృశ్యాలు ఆస్ట్రేలియాలో కూడా కనిపించాయి. ఈ నేపథ్యంలో చంద్రయాన్-3 మిషన్కు సంబంధించిన శకలాలే అంటూ సోషల్ మీడియాలో ఊహాగానాలు వెల్లువెత్తాయి.

అందరికీ ఇదొక గుణపాఠం

నిరసన వ్యక్తం చేయడం రాజ్యంగ హక్కు
జనసేన కార్యకర్తపై దాడి ప్రాథమిక హక్కులపై దాడి
సిఐ అంజూయాదవ్ తీరుపై పవన్ కళ్యాణ్ ఆగ్రహం
ఎస్పీ పరమేశ్వర రెడ్డికి ఫిర్యాదు చేసిన జనసేనాని
పోలీసులు పౌరహక్కులను గౌరవించాలి
జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్

2

ప్రశ్నిస్తే కేసులా..?

ప్రత్యేక హోదా కోసం ఉద్యమించిన వారిపై కేసులా
పాత కేసులు తిరగదోడి విద్యార్థులపై క్రిమినల్ కేసులు
వారిపై కేసులు ఉపసంహరించాలి
జగన్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ సిపిఎం కార్యదర్శి

అమరావతి, జూలై 17 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కావాలని ఉద్యమం చేసిన వారిపై కేసులు ఉపసంహరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. యోగివేమన విశ్వవిద్యాలయ విద్యార్థులపై రాష్ట్ర ప్రభుత్వం పునర్విచారణకు పిటిషన్ వేసి శిక్షలు ..మిగతా 2లో

టీడీపీ అధికారంలోకి వచ్చాక మూసేసిన డెయిరీలను మళ్లీ తెరుస్తాం

రూ.వేల కోట్ల ఆస్తులను అమూల్‌కు అప్పగిస్తున్నారు: లోకేశ్

ప్రకాశం, జూలై 17 (మనం న్యూస్): రూ.వేల కోట్ల విలువైన ఆస్తులను రాష్ట్ర ప్రభుత్వం అమూల్ డెయిరీకి కట్టబెడుతోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ ఆరోపించారు. యువగళం పాదయాత్రలో భాగంగా ప్రకాశం జిల్లాలో పర్యటిస్తున్న ఆయన.. మాలెపాడులో పాడి రైతులతో మాట్లాడారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ..మిగతా 2లో

మంచిమాట

జీవితంలో మనల్ని అభినందించేవారు నమ్మకాన్ని నేర్పిస్తారు. అసూయపడేవారు ఆత్మ గౌరవాన్ని నేర్పిస్తారు. తప్పు పట్టేవారు మనలో కొత్త ఆలోచనలకు పునాది వేస్తారు.

శుభోదయం

తొలి రోజు భేటీ ముగిసింది

బెంగళూరు, జూలై 17 : కర్ణాటకలోని బెంగళూరులో విపక్ష నేతల తొలి రోజు భేటీ ముగిసింది. వివిధ అంశాలపై దాదాపు రెండు గంటలకు పైగా నేతలంతా చర్చించారు. మంగళవారం మరోసారి భేటీ కానున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీను నిలువరించే అంశంతో పాటు పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కీలకంగా చర్చించనున్నారు. ఇప్పటికే ఓసారి పట్నాలో విపక్షాలు సమావేశమైన విషయం తెలిసిందే. మహారాష్ట్రలోని ఎన్సీపీలో తిరుగుబాటు, బెంగాల్లో పంచాయతీ ఎన్నికల్లో హింసకు టీఎంసీనే కారణమంటూ కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు ఆరోపించిన నేపథ్యంలో తాజాగా జరుగుతున్న ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. ఈసారి బెంగళూరులో మొదలైన ఈ కీలక భేటీకి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, మల్లికార్జునఖర్గే, రాహుల్‌గాంధీతో పాటు తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, తమిళనాడు సీఎం స్టాలిన్ (డీఎంకే), బిహార్ సీఎం నితీశ్ కుమార్ (జేడీయూ), బిహార్ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ (ఆర్జేడీ), ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ (ఆప్), మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే (శివసేన (యూబీటీ) ఆయన తనయుడు ఆదిత్య ఠాక్రే, ఝార్ఖండ్ సీఎం హేమంత్సోరెన్ (జేఎంఎం), పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, డీఎండీకే ప్రధాన కార్యదర్శి వైకోతో పాటు మొత్తం 26 పార్టీలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు.

శరద్ పవార్ గైర్హాజరుపై ఊహాగానాలు!

బెంగళూరు వేదికగా జరుగుతోన్న విపక్షాల తొలిరోజు భేటీకి ఎన్సీపీ అధినేత శరద్ పవార్ హాజరు కాలేదు. దీంతో రకరకాల ఊహాగానాలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో ఎన్సీపీ స్పష్టత ఇచ్చింది. రెండో రోజు సమావేశానికి తన కుమార్తె సుప్రియా సూలేతో కలిసి పవార్ విపక్షాల భేటీకి హాజరవుతారని తెలిపింది. అయితే, తొలి రోజు భేటీతో పాటు విందుకు ఎందుకు హాజరుకాలేదనే అంశాన్ని మాత్రం తెలపలేదు. మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానుండటంతో పార్టీ ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేయడంతో పాటు సభలో జరిగే పరిణామాలను నిశితంగా పరిశీలించేందుకు వీలుగానే నేడు ముంబయిలో ఉండాలని ఆయన నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది.

ఎన్డీయే పరిధి పెరిగింది

న్యూఢిల్లీ, జూలై 17 : నేడు ఢిల్లీలో జరిగే ఎన్డీయే కూటమి సమావేశానికి 38 పార్టీలు హాజరవుతున్నట్టు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వెల్లడించారు. గత కొన్నేళ్లుగా ఎన్డీయే పరిధి పెరిగిందన్నారు. గత 9ఏళ్లలో అనేకమంది ప్రశంసలు అందుకున్న ప్రధాని నరేంద్ర మోదీ బలమైన నాయకత్వాన్ని అందరం చూశామని తెలిపారు. సోమవారం, మంగళవారం బెంగళూరులో విపక్షాల భేటీకి 26 పార్టీలు హాజరయ్యే అవకాశం ఉందంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో ఢిల్లీలో నడ్డా మీడియాతో మాట్లాడారు. మోదీ ప్రభుత్వ పథకాలు, విధానాల సానుకూల ప్రభావం కారణంగా ఎన్డీయే భాగస్వామి పక్షాలు ఉత్సాహంగా ఉన్నాయన్నారు. ఎన్డీయే కూటమిని దేశానికి సేవ చేసేందుకు, బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన ఆదర్శ కూటమిగా అభివర్ణించిన నడ్డా.. యూపీయేకు నాయకుడే కాదు.. నిర్ణయాలు తీసుకొనే శక్తి కూడా లేదంటూ ఎద్దేవా చేశారు. వారిది స్వార్థ ప్రయోజనాల ఆధారంగా ఏర్పడిన పొత్తులేనని విమర్శించారు. గత తొమ్మిదేళ్ల ఎన్డీయే పాలనలో అవినీతిని ఉపేక్షించలేదని.. కరోనాను కట్టడి చేయడంలో ప్రధాని మోదీ ప్రపంచానికే ఒక ఉదాహరణగా నిలిచారని నడ్డా కొనియాడారు. ఎన్డీయే ప్రభుత్వం గత తొమ్మిదేళ్లలో సుపరిపాలన అందించిందని.. అందుకోసం నిరంతరం కృషిచేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు రూ.28లక్షల కోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లోకి బదిలీ చేసినట్టు వెల్లడించారు. నేడు, రేపు విపక్షాల భేటీ బెంగళూరులో జరుగుతున్న వేళ ఎన్డీయే తన బలాన్ని నిరూపించుకునేలా నిర్వహించే నేటి ఎన్డీయే భాగస్వామ్యపక్షాల భేటీ కీలక ప్రాధాన్యం సంతరించుకుంది.

ఎన్నికల ప్రచారంలో ఈడీ..

చెన్నై, జూలై 17 : మనీలాండరింగ్ కేసుకు సంబంధించిన దర్యాప్తులో భాగంగా తమిళనాడు మంత్రి కె.పొన్ముడి నివాసంలో ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోమవారం సోదాలు చేపట్టారు. దీనిపై రాష్ట్ర సీఎం, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. ఈడీ 'ఎన్నికల ప్రచారంలో' చేరిందంటూ దర్యాప్తు సంస్థ పై ఘాటు విమర్శలు చేశారు. 2007-2011 మధ్య గత డీఎంకే ప్రభుత్వంలో పొన్ముడి గనుల శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో క్వారీ లైసెన్సు నిబంధనలను ఉల్లంఘించారని, గనుల కేటాయింపుల విషయంలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. ఇందులో భాగంగానే సోమవారం ఉదయం పొన్ముడి, ఆయన కుమారుడు, ఎంపీ గౌతమ్ సిగమణి పాన్ నివాసాలు, కార్యాలయాల్లో అధికారులు తనిఖీలు జరిపారు. కాగా.. మనీలాండరింగ్ కేసులో రాష్ట్ర మంత్రి సెంథిల్ బాలాజీని ఈడీ గత నెల అరెస్టు చేసిన విషయం తెలిసిందే. రోజుల వ్యవధిలోనే మరో మంత్రిపై ఈడీ దర్యాప్తును ముమ్మరం చేయడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కుట్రపూరితంగానే తమ నేతలను తప్పుడు కేసుల్లో ఇరికిస్తోందని డీఎంకే మండిపడింది. విపక్షాల సమావేశం కోసం బెంగళూరు బయల్దేరిన సీఎం స్టాలిన్ తాజా సోదాలపై స్పందించారు. 'ఇటీవలే పొన్ముడిపై ఉన్న రెండు కేసులను కోర్టు కొట్టేసింది. ఇప్పుడు ఈడీ సోదాలు చేపట్టింది. ప్రతిపక్షాల భేటీ నుంచి ప్రజల దృష్టికి మళ్లించేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే మా కోసం తమిళనాడు గవర్నర్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పుడు ఈడీ కూడా ఈ ప్రచారంలో చేరింది. ఇక మా ఎన్నికల పని సులువుగా అవుతుందని భావిస్తున్నా అంటూ సీఎం వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఎన్నికల వేళ ఈడీ చేపట్టే ఈ దాడులు సాధారణమేనని, ఇలాంటి బెదిరింపులకు డీఎంకే భయపడదన్నారు.

మోదీ ప్రభుత్వం స్క్రిప్ట్: కాంగ్రెస్

అటు కాంగ్రెస్ కూడా ఈ సోదాలను తీవ్రంగా ఖండించింది. విపక్షాల భేటీకి ముందు తమిళనాడు మంత్రిపై దాడులు జరగడాన్ని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. విపక్షాలను విడగొట్టేందుకు మోదీ ప్రభుత్వం రాసిన స్క్రిప్ట్ ఇది. మోదీ ప్రభుత్వం పాల్పడుతున్న ఈ రాజకీయ కుట్రలపై పోరాడేందుకు విపక్షాలన్నీ ఏకమయ్యాయి. ప్రజాస్వామ్యాన్ని అణచివేసేందుకు చేసే ఈ ప్రయత్నాలకు మేం ఎన్నడూ తలొగ్గం అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు.

కొత్త విధానాలను అన్వేషించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉందని సీఎం జగన్ అన్నారు. ఈ విభాగాల పరిధిలో ఆదాయాలు గణనీయంగా పెరిగాయన్నారు. గతంలో ఆదాయాలపరంగా ఉన్న లీకేజీలను అరికట్టడంతోపాటు, పారదర్శక విధానాలు, సంస్కరణలతో ఇది సాధ్యమైందన్నారు. రవాణారంగంలో సంస్కరణలపై దృష్టిపెట్టాలన్న సీఎం, ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలపై అధ్యయనం చేయాలన్నారు. అత్యుత్తమ విధానాలను రాష్ట్రంలో అమలు చేయాలని సూచించారు. వాహనాలపై పన్నుల విషయంలో కొత్త విధానాలను అన్వేషించాలన్నారు. ఇవి కొనుగోలు దారులకు ఎంకరేజ్ చేసేలా ఉండాలన్నారు. ఆర్థికశాఖ అధికారులు కూడా కలెక్టర్లతో నిరంతరం మాట్లాడాలన్నారు. తదీనివల్ల ఆదాయాన్నిచ్చే శాఖలు మరింత బలోపేతం అవుతాయని, ఎక్కడా లీకేజీలు లేకుండా ప్రభుత్వ ఖజానాకు ఆదాయం వస్తుందన్నారు. 202324 ఆర్థిక సంవత్సరం మొదటి మూడునెలల్లో వివిధ విభాగాల పనితీరును సమీక్షించారు.. విభాగాల వారీగా రెవెన్యూ వసూళ్ల పనితీరును సమీక్షించిన సీఎం. ఈ ఆర్థిక సంవత్సరంలో జూన్ వరకూ 91శాతం లక్ష్యం చేరిన జీఎస్టీ పన్నుల వసూళ్లు జరిగాయని అధికారులు వెల్లడించారు. జూన్ వరకూ రూ.7,653.15 కోట్ల జీఎస్టీ పన్నుల వసూళ్లు అయ్యాయని, గత ఏడాదిలో ఇదే కాలంతో పోలిస్తే 23.74 శాతం జీఎస్టీ వసూళ్ల పెరుగుదల కనిపించిందని వెల్లడించారు. గతంతో పోలిస్తే మద్యం అమ్మకాలు తగ్గాయని, అదే సమయంలో ఆదాయం పెరిగిందని అధికారులు తెలిపారు. ఏప్రిల్, మే, జూన్ నెలలో బీరు అమ్మకాల్లో మైనస్ 56.51 శాతంగా, తక్కువ అమ్మకాలు నమోదయ్యాయని, లిక్కర్ అమ్మకాల్లో మైనస్ 5.28 శాతంగా, తక్కువ అమ్మకాలు నమోదయ్యాయని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం వైయస్.జగన్ మాట్లాడుతూ... నాటుసారా తయారీ చేస్తున్న కుటుంబాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి మార్గాలు చూపాలన్నారు. అయితే ఆయా కుటుంబాలకు ఈ కార్యక్రమం కింద రూ.16.17 కోట్లు ఇప్పటికే పంపిణీ చేశామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని సీఎం సూచించారు. ఆయా గ్రామాల్లో నాటుసారా తయారు చేస్తున్న వారిలో చైతన్యం కలిగించాలన్నారు. ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను సమర్ధవంతంగా అమలయ్యేలా చూడాలన్నారు. గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్ల ఆదాయం పెరిగిందని అధికారులు వెల్లడించారు. గత ఏడాది ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి జులై 15 వరకూ రూ.2291.97 కోట్లు, ఈ ఆర్థిక సంవత్సరం అదే కాలంలో రూ.2793.7 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు. రీ సర్వే పూర్తిచేసుకున్న గ్రామాల్లో రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభం అయ్యాయని తెలిపిన అధికారులు, దాదాపు 5వేల రిజిస్ట్రేషన్ సేవలు గ్రామ సచివాలయాల్లో జరిగాయని తెలిపారు. వీటిద్వారా రూ.8.03 కోట్ల ఆదాయం వచ్చిందని వెల్లడించారు. గనులు,ఖనిజాల శాఖ నుంచి గడచిన మూడేళ్లలో 32 శాతం సీఏజీఆర్ సాధ్యమైందని వెల్లడించారు. రూ.4,756 కోట్లు వచ్చిందని వెల్లడించారు. కార్యకలాపాలను నిర్వహించిన 2724 మైనింగ్ లీజుల్లో 1555 చోట్ల తిరిగి కార్యకలాపాలను ప్రారంభమయ్యాయని తెలిపారు. మిగిలిన చోట్ల కూడా పనులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. గణనీయంగా ఏపీఎండీసీ ఆర్థిక పనితీరు మెరుగుపడిందన్న అధికారులు.. 202021లో ఏపీఎండీసీ ఆదాయం కేవలం రూ.502 కోట్లు కాగా, 2223లో రూ.1806 కోట్లకు పెరిగిందన్నారు. ఏపీఎండీసీ ఆదాయం.202324 నాటికి రూ.4వేలకోట్లకు చేరుతుందని అంచనా వేశారు. మంగంపేట బైరటీస్, సులియారీ బొగ్గుగనుల నుంచి భారీగా ఆదాయం తెచ్చుకుంటున్న ఏపీఎండీసీ. సులియారీ నుంచి ఈ ఏడాది 5 మిలియన్‌టన్నుల బొగ్గు ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించచారు.

అందరికీ ఇదొక గుణపాఠం

తిరుపతి, జూలై 17 (మనం న్యూస్): నిరసన వ్యక్తం చేయడం రాజ్యాంగపరంగా ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. సోమవారం తిరుపతి వచ్చిన ఆయన విమానాశ్రయం వద్ద మీడియాతో మాట్లాడుతూ.. ఎవరికి ఇబ్బంది లేకుండా, ఆయుధాలు లేకుండా నిరసన చేయవచ్చునని అన్నారు. ఢిల్లీ రాంలీలా మైదానంలో నిరసన కేసు విషయంలో సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా గుర్తు చేశారు. జనసేన కార్యకర్త కొట్టే సాయి హుందాగా వ్యవహరించే వ్యక్తి అని.. ఆయన్ని పిలిపించి పోలీసులు కొట్టారని పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణ ఉన్నవారని, మచిలీపట్నంలో జరిగిన బహిరంగ సభలో జాతీయ గీతాన్ని ఆలాపన చేసి ఆరు లక్షల మంది జాతీయ గీతం వినేటప్పుడు క్రమశిక్షణతో నడుచుకున్నారని చెప్పారు. ప్రాథమిక హక్కుల రక్షణ విషయంలో మానవ హక్కుల కమిషన్ జడ్జి సుమోటోగా స్పందించడంతో.. వారికి ధన్యవాదాలు తెలియ జేసుకుంటున్నామన్నారు. సుమోటోగా కేసు నమోదు చేసుకొని ఈనెల 27వ తేదీలోగా సమాధానం ఇవ్వాలని ఆదేశాలు కూడా జారీ చేసింది. ఇది కొట్టేసాయి ఒకడిపై జరిగిన దాడి కాదని.. ప్రాథమిక హక్కులపైన జరిగిన దాడిగా పవన్ కల్యాణ్ అభివర్ణించారు.జనసేనపార్టీ కార్యకర్త కొట్టే సాయి పట్ల శ్రీకాళహస్తి సీఐ అమానుష వ్యవహారశైలిపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తిరుపతి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. సీఐ అంజూ యాదవ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ పరమేశ్వర రెడ్డిని కోరారు. పవన్ కల్యాణ్ పిర్యాదుపై ఎస్పీ సానుకూలంగా స్పందించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇటీవల వాలంటీర్ వ్యవస్థపై పవన్ కళ్యాణ్‌ను ఎస్పీ వివరణ కోరారు. వాలంటీర్ వ్యవస్థపై తమ వద్ద ఉన్న ఆధారాలను పోలీసు వ్యవస్థకు సమర్పించాలని అన్నారు. పవన్ కల్యాణ్ అక్కడకు రావడంతో పెద్ద ఎత్తున అభిమానులు, జనసేన కార్యకర్తలు తరలివచ్చారు. ఈ క్రమంలోనే ఎస్పీ కార్యాలయం వద్ద అభిమానుల మధ్య తోపులాట జరుగగా.. పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడకుండా వెళ్లిపోయారు. అక్కడి నుంచి పార్టీ నాయకులు, జనసైనికులతో కలసి భారీ ర్యాలీగా పవన్ కళ్యాణ్ తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళ్లారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పవన్ వెంటే ఉన్నారు. ఈ పర్యటన సందర్భంగా ఉదయం నుంచే పార్టీ నాయకులతోపాటు జనసైనికులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్నారు. నేనంటే ఏమిటో చూపిస్తా అంటూ సీఐ అంజూ యాదవ్‌ను పవన్ కల్యాణ్ హెచ్చరించారు. శ్రీకాళహస్తిలో జనసేన చాలా ప్రశాంతంగా ఆందోళన చేసిందన్నారు. కానీ ప్రశాంతంగా ఆందోళన చేస్తుంటే సీఐ చెయ్యి చేసుకున్నారు, సీఐ ప్రవర్తన ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించేలా ఉందన్నారు. పోలీసులు కూడా ఇకపై ఇష్టారాజ్యంగా వ్యవహరించకూడదు. భవిష్యత్‌లో అందరికీ ఇదొక గుణపాఠం లాంటిది మేము కూడా క్రమశిక్షణతో ఉంటాం అన్నారు పవన్ కళ్యాణ్. పవన్ కల్యాణ్‌పై వాలంటీర్లు చేస్తున్న నిరసనకు వ్యతిరేకంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో జనసేన నేతలు ఆందోళన చేపట్టారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న సీఐ అంజూ యావద్.. జనసేన నాయకుడు కొట్టె సాయిపై చేయి చేసుకున్నారు. అక్కడే ఉన్న వారు ఈ వీడియోను తీసి నెట్టింట పెట్టారు. క్షణాల్లోనే ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

వినూత్న పథకాలతో సామాన్యులకు విద్య

విజయవాడ, జూలై 17 (మనం న్యూస్): విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు, వినూత్న పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మన విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల్లో కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులు ఇందులో చదివే విద్యార్థుల భవిష్యత్తు బాధ్యతను తీసుకొని, వారు అత్యుత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రోత్సాహించాలన్నారు. వారిని ఉన్నతంగా తీర్చిద్దిద్దాలని సూచించారు. సోమవారం విజయవాడ సమీపంలోని నిడమనూరు దగ్గర కేజీబీవీల్లో కొత్తగా నియామకమైన 1,543 మంది ఉపాధ్యాయులతో పాఠశాల విద్యాశాఖసమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక రోజు ఓరియెంటేషన్ కార్యక్రమానికి మంత్రి బొత్స ముఖ్య అతిథిగా హాజరై వారికి నియామక పత్రాలను అందజేశారు. కేజీబీవీల్లో కొత్తగా ఎంపికై బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయ సిబ్బందికి మంత్రి, ఐఏఎస్ అధికారులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గతంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యను పూర్తి చేసుకొని ఉన్నత స్థితికి ఎదిగిన పలువురు పూర్వవిద్యార్థినులను అభినందిస్తూ జ్ఞాపికలను మంత్రి అందజేశారు. ఆయా విద్యార్థులు ఉన్నతంగా ఎదిగిన తీరును స్వయంగా వెల్లడించారు. అణగారిన సామాజిక వర్గాల బాలికలకు నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో నెలకొల్పబడిన పాఠశాలలే కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు అన్నారు. ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో 1,543 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి ఒకేసారి అనుమతిచ్చి ప్రతిభావంతులైన వారిని ఎంపిక చేసి నియామక పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇక్కడ చదివే విద్యార్థులు ప్రతి రంగంలో రాణించే దిశగా బోధన పక్రియ కొనసాగాలని, ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలికల విద్య ప్రాధాన్యతను గుర్తించిన ప్రభుత్వం తదనుగుణంగా విద్యాభివృద్ధికి భారీ స్థాయిలో నిధులు వెచ్చించడమేగాకుండా వారి సాధికారతకు కృషి చేస్తోందన్నారు.

బడి మానేసిన పిల్లలకు, అనాథ పిల్లలకు, పాక్షిక అనాథ పిల్లలకు, దివ్యాంగులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీవర్గాల పిల్లలకు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పిల్లలకు ప్రాధాన్యతనిస్తూ ప్రవేశాలకు అనుమతి కల్పించడం, ఇంటర్మీడియట్‌ను కూడా కేజీబీవీల్లో ప్రవేశపెట్టడంతో బాలికల నమోదుశాతంతో పాటు ఆదరణ పెరుగుతోందని మంత్రి అన్నారు. దేశానికే దిక్సూచిగా విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి, వినూత్నమైన పథకాలు ప్రవేశపెట్టి దేశం మొత్తం రాష్ట్రం వైపు చూసేలా చేయడంలో ముఖ్యమంత్రి పాత్ర అద్వితీయమన్నారు.

తప్పుల మీద తప్పులు

(మొదటిపేజీ తరువాయి)

కాలపరిమితి మరి కొద్ది నెలల్లో ముగుస్తున్నా.. ఈ ప్రభుత్వం రాష్ట్ర హక్కులు కాపాడ లేకపోయిందని దుయ్యబట్టారు. వైసీపీ ఎంపీలు కేంద్రం నుంచి రాష్ట్రానికి ఏం సాధించారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా తీసుకొస్తానని ఊరూరా తిరిగి ఓట్లు వేయించుకున్న జగన్ రెడ్డి, నాలుగేళ్లలో రాష్ట్రానికి కనీసం ఒక ప్రాజెక్టుగానీ, ఒక సంస్థనుగానీ తెచ్చారా? అని చంద్రబాబు నిలదీశారు. ఈ నెల 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో పార్టీ ఎంపీలు రామ్మోహన్నాయుడు, గల్లా జయ్దేవ్, కేశినేని నాని, కనకమేడల రవీంద్ర కుమార్, మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్రావుతో హైదరాబాద్లో చంద్రబాబు సమావేశమయ్యారు. పార్లమెంట్లో రాష్ట్రానికి సంబంధించి ప్రస్తావించాల్సిన అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో పూర్తిగా గాడి తప్పిన శాంతిభద్రతలు, విధ్వంసక పాలనపై పార్లమెంట్‌లో లేవనెత్తాలని ఎంపీలకు చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో పరిస్థితులపై స్వయంగా కేంద్ర మంత్రులే ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఇక్కడి పరిస్థితులను పార్లమెంట్ వరకు తీసుకెళ్లాలన్నారు. అక్రమ కేసులు, దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ వర్గాలపై జరుగుతున్న దాడులను పార్లమెంట్లో ప్రస్తావించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన అసమర్థత కారణంగా తప్పుల మీద తప్పులు చేసి జాతీయ ప్రాజెక్టు పోలవరాన్ని ఎలానాశనం చేసిందో కూడా పార్లమెంట్లో చర్చించాలని సూచించారు. పీపీఏ హెచ్చరికలు, కేంద్ర ప్రభుత్వ సూచనలు పక్కన పెట్టి, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రివర్స్ నిర్ణయాల వల్ల పోలవరానికి జరిగిన నష్టాన్ని చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నదుల అనుసంధానం వల్ల జరిగే లబ్ధిని ప్రత్యేకంగా పార్లమెంట్లో చర్చించాలన్నారు. టీడీపీ హయాంలో నదుల అనుసంధానంపై చేసిన ప్రయత్నాలు, వాటివల్ల వచ్చే ఫలితాలను కూడా చర్చకు తీసుకురావాలని కోరారు. కేంద్రం కూడా దేశంలో నదుల అనుసంధానంపై దృష్టిపెట్టాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. పార్లమెంట్లో రానున్న బిల్లులపై ఆయా సందర్భాలకు అనుగుణంగా పార్టీలో చర్చించి నిర్ణయాలు తీసుకుందామని ఎంపీలకు సూచించారు.

ప్రశ్నిస్తే కేసులా..?

(మొదటిపేజీ తరువాయి)

పడేలా చేయడం వారిపై కక్ష సాధించడమేనని తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సోమవారం ప్రకటన విడుదల చేశారు. బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన హామీలు అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా అనేక రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మేధావుల వేదికలు వివిధ రూపాలలో తమ నిరసనను తెలియజేశాయని తెలిపారు. అందులో భాగంగా 2016 ఆగస్టు 8న సీఎం సొంత జిల్లాలో యోగివేమన విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించడానికి ప్రయత్నించారన్న ఆరోపణలతో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో యూనివర్సిటీ విద్యార్థి నాయకులపై పొద్దుటూరు పోలీసులు కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. అయితే పోలీసులు విచారణ సరిగా చేయలేదని సాక్ష్యాలను, పక్కాగా పెట్టలేదని పునర్విచారణ చేయడం కోసం జగన్మోహనరెడ్డి ప్రభుత్వంపిటిషన్ వేసిందని వివరించారు. సెక్షన్ 311 కింద సాక్షులను మళ్లీ కోర్టుకు పిలిపించి విద్యార్థి నాయకులకు వ్యతిరేకంగా సాక్ష్యాలు ప్రవేశపెట్టడమంటే ప్రత్యేక హోదా పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతోందని మండిపడ్డారు. ఎన్నికల్లో గెలవడానికి వైఎస్సార్ సిపి కూడా ప్రత్యేక హోదాను సాధనంగా వాడుకుందని, అధికారంలోకొచ్చాక ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలను, ఆత్మగౌరవాన్ని పక్కన పెట్టి కేంద్రానికి దాసోహమైందన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం విద్యార్థి నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం దుర్మార్గమని పేర్కొన్నారు. కేసును తిరగదోడి పునర్విచారణ చేసి శిక్షలు పడేలా చేయడం రాష్ట్ర ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు నిదర్శనమని తెలిపారు. ప్రజాసమస్యలపై పోరాడే వారిపై క్రిమినల్ చట్టాలను ప్రయోగించడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతులను తొక్కిపెట్టడానికి తెచ్చిన జివో నెం.1 విషయంలో కోర్టునుండి ఎదురుదెబ్బ తగిలిన తరువాత కూడా వైసిపి ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవడం లేదని, ప్రజాఉద్యమాలను ఎంత అణచాలని చూస్తే అంత వేగంగా పెరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని హెచ్చరించారు. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ఈ వైఖరిని ఖండించాలని కోరారు.

విద్య శక్తివంతమైన ఆయుధం

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థులతో గవర్నర్ కాసేపు ముచ్చటించారు. విద్యార్థులు న్యాయ విద్యను బాగా అభ్యశించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. వారిని ఉత్సాహపరుస్తూ 'ఆల్ ది బెస్ట్' చెప్పారు. కార్యక్రమంలో ఏపీ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి, ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొ.మాచిరెడ్డి రామకష్ణారెడ్డి, అనంతపురం ఆర్డీవో మధుసూదన్, హౌసింగ్ పీడీ కేశవ నాయుడు, మున్సిపల్ చైర్పర్సన్ రమణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, శ్రీ విజయనగర్ కాలేజ్ ఆఫ్ లా ఫౌండర్ చైర్మన్ రామి రెడ్డి, కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి, అడ్వకేట్ హరికష్ణ, ప్రిన్సిపల్ డా.రాఘవేంద్ర చారి, కళాశాల సిబ్బంది మహేష్, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

మనీలాండరింగ్ కేసు..

చెన్నై, జూలై 17 : మనీలాండరింగ్ కేసులో భాగంగా డీఎంకే నేత, తమిళనాడు విద్యాశాఖ మంత్రి పొన్ముడిని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కేంద్ర పోలీసు బలగాలు భద్రత మధ్య పొన్ముడిని ఈడీ కార్యాలయానికి తీసుకెళ్లారు. ఆయన కుమారుడు గౌతమ్ నివాసాలు, ఆఫీసుల్లో 13 గంటల పాటు అధికారులు సోదా చేశారు. ఈ సోదాల్లో మంత్రి పొన్ముడి ఇంట్లో రూ.70లక్షల నగదుతో పాటు విదేశీ కరెన్సీ, అమెరికా డాలర్లు సహా రూ.10లక

సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే భూమన

- అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నాము
- మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత

తిరుపతి కార్పొరేషన్, జూలై 17, మనం న్యూస్: తిరుపతి నగరం లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ, ఇన్నర్ రోడ్లను, కాలువలను ఆధునికరిస్తున్నామని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి నగరంలోని 41వ డివిజన్ వరద రాజ నగర్లో రెండు సిసి రోడ్లను తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనా రాయణలు ప్రారంభించారు. ఈ సంధర్భంగా తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత మాట్లాడుతూ గత పది రోజులుగా నిత్యం తిరుపతి నగరంలో అంతర్గత రహదారులను ఆధుని కరించి, కొత్తగా సిసి రోడ్లుగా ప్రారంభించడం జరుగుతు న్నదన్నారు. 41వ డివిజన్ వరదరాజ నగర్లో సోమవారం 40 లక్షలతో నిర్మించిన రెండు సిసి రోడ్లను ప్రారంభించడం జరిగిందని, త్వరలో మరికొన్ని రహదారులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. తిరుపతి నగరంలో ప్రజాభివృద్ధి కొరకు తీసుకోవాల్సిన అన్ని చర్యలను కౌన్సిల్ సమావేశం లో చర్చించి నిర్ణయం తీసుకుంటున్నట్లు మేయర్ డాక్టర్ శిరీష, కమిష నర్ హరిత వివరించారు. ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ కార్పొరేటర్ స్రవంతి, డివిజన్ అధ్యక్షులు రాజేష్, ఎస్.ఈ మోహన్, ఎంఈ వెంకట్రామిరెడ్డి, డిఈ గోమతి తదితరులు పాల్గొన్నారు.

కారంచేడు వీరులకు వీసీకే పార్టీ నివాళి

- మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలని దళితులకు పిలుపు

మదనపల్లె క్రైమ్, జూలై 17, మనం న్యూస్: కారంచేడు కులనిర్మూలనా సమర వీరుల స్మారక దినం సందర్భంగా సోమవారం స్థానిక బెంగళూరు రోడ్డు లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద, వీసీకే పార్టీ ఆధ్వర్యంలో కారంచేడు వీరులకు వీరవందనం కార్యక్రమం జరిగింది. ముందుగా వీసీకే నేతలు అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుల నిర్మూలనా సమరంలో నేలకొ రిగిన కారంచేడు- చుండూరు యుద్ధవీరులకు నివాళులు అర్పించి, వీరవందనాలు చెప్పారు. ఈసందర్భంగా జరిగిన సమావే శంలో వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ మాట్లాడుతూ అగ్రకుల రాజ్యాన్ని గజగజలాడించిన కంచికచర్ల, కారంచేడు, చుండూ రు కులనిర్మూలనా పోరాటాల స్ఫూర్తితో ఆంధ్రప్ర దేశ్ లోని దళితులు తమపై జరుగుతున్న అఘాయిత్యాలకు వ్యతిరే కంగా మరో స్వాతం త్ర్య పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజల మధ్య సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని సాధిం చడానికి డాక్టర్ అంబేడ్కర్ రాజ్యాంగం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు.. మహిళ లకు, ఓసి కులాల్లోని పేదలకు అందుబాటులోకి తెచ్చిన సౌకర్యాలను, రక్షణలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేసేశాయ ని మండి పడ్డారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాల వల్ల కుల సమస్య రోజురోజుకీ జఠిలమౌతోందని, పేదరికం పెరిగి పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నల్ల చట్టాలతో పౌర హక్కులను కాలరాస్తూ, ప్రజా పోరాటాలను కర్కశంగా అణచివేస్తు న్నారని చెప్పారు. మన రాష్ట్రంలో దళితులపై అనేక దారుణాలు జరుగుతు న్నాయని, ఇటీవల వైసీపీ అధికార ప్రతినిధిగా చెప్పుకొనే పంచ్ ప్రభాకర్ అనే కుల దురహంకారి రాష్ట్రంలో 25 శాతం ఓటు బ్యాంకు కలిగివున్న ఎస్సీ, ఎస్టీలను సోషల్ మీడియా వేదికగా కుల దూషణలు చేసి తీవ్రంగా అవమానించారని, దీనిపై ముఖ్యమంత్రి గాని, దళిత ఉప ముఖ్యమంత్రి, దళిత హోం మంత్రి, దళిత మంత్రులు, దళిత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గానీ ఏ ఒక్కరూ స్పందించలేదని, రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల పరిస్థితి ఎంతో దయనీయ ంగా ఉందని, పాలకులు ఎస్సీ, ఎస్టీల పట్ల నిర్దయగా వ్యవహరి స్తున్నారని ఆవేదన వ్యక్తం చేశా రు. దాడులకు వ్యతిరేకంగా దళితుల్ని కూడగట్టి, కారంచేడు యుద్ధ వీరుల స్ఫూర్తితో దెబ్బకు దెబ్బ తీసేందుకు సన్నద్ధం చేస్తూ, మరో స్వాతంత్ర్య పోరాటానికి వారిని సిద్ధం చేయడానికి, జులై 17 కారం చేడు సంస్మరణ దినం నుండి, ఆగస్టు 6 చుండూరు సంస్మరణ దినం వరకూ, రాష్ట్ర వ్యాప్తంగా కారంచేడు - చుండూరు కులనిర్మూలనా సమర వీరులకు వీరవందన సమావేశాలు నిర్వహించి, ముగింపు సందర్భంగా ఆగస్టు 6న అనంతపురంలో చుండూరు - కారంచేడు కుల నిర్మూలనా సమర వీరుల స్మారక వీరవందన సభ నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షులు చిదంబరం, పార్లమెంటు సభ్యుడు డాక్టర్ తిరుమావళవన్ తోపాటు జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో దళిత ఉద్యమాలు నడుపున్న పలువురు నేతలు హాజరౌతున్నట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీలతోపాటు బీసీ, మైనార్టీ వర్గాలు, ఓసీ కులాల్లోని పేదలు, ప్రజాస్వామిక వాదులు ఈసభకు హాజరై జయప్రదం చేయాలని శివప్రసాద్ కోరారు. వీసీకే పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముత్యాల మోహన్ నేతృత్వంలో జరిగిన ఈకార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప, రిటైర్డ్ డిప్యూటీ జైలర్ బురుజు లక్ష్మీనారాయణ లతోపాటు వీసీకే పార్టీ నాయ కులు గిన్నెల మనోహర్ రెడ్డి, రాయల్ సూర్య, సొన్నికంటి రెడ్డెప్ప, రవిశంకర్, తలారి కృష్ణ, శశికుమార్, బురుజు రెడ్డిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీల పరిష్కారంలో అలసత్వం లేకుండా పరిష్కారం చూపాలి

- జిల్లా కలెక్టర్

తిరుపతిటౌన్, జూలై 17, మనం న్యూస్ : స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణీత కాలవ్యవధి లోపల ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలకు అర్థవంతశీగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి అధికారులను ఆదేశిం చారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్ర మలో జాయింట్ కలెక్టర్ డి. కె బాలాజీతో కలిసి స్పందన గ్రీవెన్స్ అర్జీల ను స్వీకరించారు. వీరితో పాటు డిఆర్ఓ కోదండ రామిరెడ్డి, ఎస్ డి సి లు భాస్కర్ నాయుడు, శ్రీనివాసులు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. స్పందన ఆన్లైన్ నమోదుతో రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు.. రెవెన్యూ శాఖకు- 114, మండల పరిష త్ - 3, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ - 3, గనులు మరియు భూగర్భ శాఖ - 2, ఎక్సైజ్ - 2, సమ గ్ర శిక్షా అభియాన్ -1, గురుకుల పాఠశాల -7, పోలీస్ శాఖ -14, జిల్లా పౌరసరఫరాల శాఖ - 2, జిల్లా పరిశ్రమల శాఖ - 1, నీటిపారుదల శాఖ -3, పంచాయతీరాజ్ -1 , జిల్లా ఉపాధి కార్యాలయం - 2, మునిసిపల్ కమిషనర్ -2, విద్యుత్ శాఖ -2, హౌసి ంగ్ -4, తుడా -1, జిల్లా పంచాయతీ శాఖ -4, జిల్లా విద్యాశాఖ అధి కారి -3, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ -1, దేవాదాయ శాఖ -1, పిడి డిఆ ర్డిఏ -1, పిడి డ్వామా - 4, ఎస్వీ యూనివర్సిటీ - 1 కలిపి మొత్తం 178 వినతులు రావడం జరిగిందని జిల్లా అధికారులు వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించా ల్సిందిగా స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

డిగ్రీ 5వ సెమిస్టర్ ఫలితాల్లో ఐఆర్ఎం విజయభేరి

కుప్పం, జూలై 17, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ సంబంధించి ఐ ఆర్ఎంలో డిగ్రీ సెమిస్టర్ లో ఐఆర్ఎం డిగ్రీ కాలేజి విద్యార్థులు విజయ భేరి ఢంకా మ్రోగించి రికార్డు సృష్టించారని కళాశాల చైర్మెన్ దయానిధి తెలిపారు బి ఎస్ సి, ఎంపిసి ఎస్ గ్రూప్ నందు జాహ్నవి (9.36/10)మార్కు లలో కుప్పం టౌన్ ఫస్ట్ ర్యాంక్ బిజడ్ సి గ్రూప్ నందు దేవకి (8.79/10) మార్కులతో కళాశాల టాపర్ గా నిలిచారని తెలిపారు వివిధ గ్రూప్ నందుఅత్యధిక మార్కులు సాధించిన ఐ ఆర్ ఎం ఆణి ముత్యాలు జ్యోతిక , తులసి, సోని యా,ఇందు ప్రియ,సంధ్య,సాయి దీప్తి,అమీనాహార్ మెయిన్, నందిని, ఇంతటి ఘన విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి చైర్మన్ దయానిధిమరియు, ప్రిన్సిపల్ లక్షిదేవి గారిని అభినందించారు

21 నుండి పిచ్చాటూరులో ధర్మరాజు తిరునాళ్లు ప్రారంభం

- 21న సాయంత్రం ధ్వజారోహణం, 23న భకాసుర వధ
- 25న ద్రౌపదీ కళ్యాణం, 28న అర్జున తపస్సు, 30న అగ్నిగుండం
- సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి వెల్లడి

తిరుపతి, జూలై 17, మనం న్యూస్: ఈనెల 21న శుక్రవారం నుండి పిచ్చాటూరులో ధర్మరాజు తిరునాళ్లు ప్రారంభం కానున్నట్లు సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి వెల్లడించారు.మొత్తం పది రోజులపాటు జరిగే ఈ తిరుణాళ్ళ లో ఈ నెల 21న శుక్రవారం ధ్వజారోహణంతో కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు.23న ఆదివారం సాయంత్రం బకాసుర వధ, 25న మంగళవారం సాయంత్రం ద్రౌపతి, పాండవుల కళ్యాణం, 28న శుక్రవా రం ఉదయం అర్జున తపస్సు జరుగు తుందన్నారు.30న ఆదివారం ఉదయం ఆలుగు ఉత్సవం, సాయంత్రం కంకణం ధరించిన దీక్షాపరుల అగ్నిగుండ ప్రవేశం ఉంటుందన్నారు. అదే రోజు రాత్రి అమ్మవారి ఊరేగింపు, పలు సాంస్క ృతిక కార్యక్రమాలు జరగనున్నట్లు ఆయన వివరించారు.సోమవారం వసంతోత్సవం, సాయంత్రం ధర్మరాజు పట్టాభిషేకంతో తిరునాళ్లు పరిసమాప్తి అవుతు ందని ఆయన తెలిపారు.పట్టణంలో తిరునాళ్లు సజావుగా నిర్వహి ంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆశిస్తున్నట్లు రోస్ రెడ్డి కోరారు.

కెడిసిలో 5వ సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో విజయభేరీ

కుప్పం, జూలై 17, మనం న్యూస్ :కుప్పం సంబంధించి కె డి సి సంబంధించి ఎస్వీ యూ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ మూడవ సంవత్సరం ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కుప్పం డిగ్రి కళాశాల చైర్ పర్సన్ శాంత నాగరాజు తెలిపారు బీఎస్సీ (బీజడ్స్) లో జ్యోతిక9.50,భారతి9.23, బీఎస్సీ (ఎం పీ సీ ఎస్)లో నేత్రవతి 9.43, శ్వేతశ్రీ 9.28, బీఎస్సీ (ఎం ఎస్ సి ఎస్)లో శరణ్య 9.00, సతీష్ కుమార్8.54, బికాం(సి ఏ)లో యమిని, ఎమ్ ద్రాక్షాయిని ,నిఖిత, ఆనంది, చాందిని, నవీన్ కుమార్, ప్రణీత ,వసుంధర రోహిణి ,జ్ఞానంభ 9.88 పాయింట్లు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచి నట్లు పేర్కొన్నారు ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అధ్యాపక బృందాన్ని వైస్ చైర్మన్ సాగర్ రాజ్ మరియు ప్రిన్సి పాల్ సుధారాణి అభినం దించారు.

మొగలిరేశ్వర స్వామి ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు

బంగారుపాలెం, జూలై 17, మనం న్యూస్: శ్రీ మొగలిరేశ్వర స్వామి ఆల యంలో సోమవారం ఉద యం7.30. నుండి 9 గంటల వరకు సర్ప దోష నివారణ పూజలు నిర్వహి ంచినట్లు ఆలయ వంశపార ధర్మకర్త ఎంబి విజయ్ కుమార్ . కార్యనిర్వహణ అధికారి మునిరాజు తెలిపా రు. ఆలయంలోని శుభ్రప రిచి ఆలయానికి తరలివ చ్చిన భక్తులకు ఆలయ అర్చకులు గంగాధరం గురుకుల భాస్కర్ గురుకుల రెడ్డప్ప గురుకులు అష్టైశ్వర్య గురుకుల సోమేశ్వర గురుకులు ఆధ్వర్యంలో ఆలయాన్ని శుభ్రపరిచి ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయానికి మండలంలోని మొగిలి. మొగలి వారి పల్లి. బలిజేపల్లి. టేకుమంద. పాలమహాలపల్లి. బంగారు పాల్యం.. తగ్గువారిపల్లి. కేజీ సత్రం. ఇందిరమ్మ కాలనీ.. కీర మంద. బండ్లదొడ్డి. జిల్లాలు పలమనేరు. చిత్తూరు. వీకోట. బైరెడ్డిపల్లి. శాంతిపురం. కుప్పం. గంగవరం. జిల్లాగాని జిల్లా తమిళనాడు కర్ణాటక రాష్ట్రం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సర్ప దోష నివారణ పూజలను భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది కుమార్. మధు. బాలాజీ. భక్తులకు పసుపు కుంకుమ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

నిర్ణయించిన మేరకు రీ సర్వే పనులు వేగవంతంగా నిర్వహించాలి

చిత్తూరు,జూలై 17, మనం న్యూస్ : అసైన్‌మెంట్ భూములకు సంబంధించి లబ్ధిదారులను గుర్తించి సర్టిఫికెట్లను సిద్ధంగా ఉంచు కోవాలి. అన్ని ప్రాంతాలలో రేషన్ ద్వారా సరఫరా చేసే వస్తువులను మంగళవారం సాయంత్రం లోపల ఇవ్వాలి.ప్రభుత్వం ద్వారా తక్కువ ధరలకు పంపిణీ చేసే రేషన్ బియ్యం పథకం కు మరిన్ని కేంద్రాలు ప్రారంభించాలని జాయింట్ కలెక్టర్ అన్నారు. గడువు నిర్ణయించుకున్న తాసిల్దారులు రీ సర్వే పథకానికి సంబంధించి లక్ష్యాలను చేరాలని అదేవిధంగా అసైన్మెంట్ భూములను గుర్తించి పట్టాలను సిద్ధం చేయాలని, సరసమైన ధరలకు అందించే మరిన్ని బియ్యం విక్రయ కేంద్రాలను ప్రారంభించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు అన్నారు. సోమవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ డి ఆర్ ఓ ఎన్. రాజశేఖర్‌తో కలసి తాసిల్దార్లు మరియు సర్వే సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రీ సర్వే కార్యక్రమం వేగవంతంగా నిర్వహించాలని లక్ష్యాలను చేరే విధంగా చూడాల్సిన బాధ్యత తహసిల్దారులపై ఉందని అన్నారు. కొన్ని ప్రాంతాలలో 22 ఏ కింద ఉన్న భూములను గుర్తించి సమస్యను పరిష్కరించి రీ సర్వే కార్యక్రమం వేగవంతంగా జరిగేటప్పుడు చూడాలని అన్నారు. లక్ష్యాలను నిర్ణయించుకున్నప్పుడు వాటిని చేరే విధంగా తగు చర్యలు కూడా తీసుకోవాలని అన్నారు. జిల్లాలో అసైన్మెంట్ భూములను గుర్తించడం జరిగిందని లబ్ధిదారుల జాబితా లతో పాటు వారికి ఇవ్వాలని భావిస్తున్న సర్టిఫికెట్లను తాసిల్దార్ కార్యాలయాలలో సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. వన్ బి, అడంగల్, ఎఫ్ మరియు బి ప్రొఫార్మా ప్రకారము సిద్ధం చేయాలని అన్నారు. సివిల్ సప్లై మార్కెటింగ్ శాఖ వారు సమన్వయం చేసుకొని సరసమైన ధరలకు అందించే మరిన్ని బియ్యం విక్రయ కేంద్రాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. మంగళవారం సాయంత్రం లోపు కార్డుదారులకు రేషన్ పంపిణీ పూర్తి చేయాలని అన్నారు.ఈ సమా వేశంలో డిఎస్ఓ శంకరన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

కుప్పం, జూలై 17, మనం న్యూస్ : శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాల యం నిర్వహించి డిగ్రీ బిఏ బీకాం ఐదవ సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉమ్మడి జిల్లాలో ఉత్తీర్ణతలు ప్రజెంబలం సృష్టించి మొత్తంగా అన్ని విభాగాలలోను 88% ఉత్తీర్ణత సాధించారు బీఎస్సీ పారామెడికల్ వెబ్ టెక్నాలజీ నందు 100%బి జడ్ సి నందు 92% బిఎ నందు 88% ఉత్తీర్ణత శాతం సాధించారు గణితంలో 10/10 మార్కుల 10 మందిని భౌతిక శాస్త్రంలో 75/75 12 మందికి రావడం గమనార్హం బి ఏ లో శిరీష ,కల్పన, బిఎస్సీలో చందన ,స్వాతి, శ్రావణి బిజడ్‌సి నందు సౌమ్య, సంధ్య హార్టికల్చర్ నందిని, సంధ్య పారామెడికల్ నందు ఆర్తి తిరుపతి టాపర్స్ గాని నిలిచి కళాశాల చరిత్రను తిరగరాశారు కళాశాల ప్రిన్సిపల్ జింక లక్ష్మీనారాయణ విద్యార్థులను మరియు బోధించిన అధ్యాప కులను అభినందించారు ప్రతి సంవత్సరం ప్రతి సెమిస్టర్ లోనూ 85 మంది 95% వరకు ఉత్తీర్ణత శాతం సాధించుకుంటూ వస్తున్న కళాశాల డిగ్రీ కళాశాల ఇంటర్షిప్ నందు 100% ఉత్తీర్ణత సాధించారు ప్రైవేటు కళాశాలకు తలదన్నే విధంగా అటు విద్యా నందు ఆటలు పాటలు యందు ఇతర పోటీ పరీక్షలందు డిగ్రీ కళాశాల విద్యార్థులు అమోఘమైన ప్రతిభను కనబరు స్తున్నారు అందుకే 23-24 విద్యా సంవత్సరం రాయలసీమలోని అధికం గా విద్యార్థులు కళాశాల నందు చేరారని ప్రిన్సిపాల్ తెలియజేశారు

లోకేష్‌ను కలిసిన దళిత నాయకుడు కన్నన్

కుప్పం, జూలై 17, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ సంబంధించి దళిత నాయకుడు కన్నన్ ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గం లో యువ గలం లోకేష్ పాదయాత్రలో భాగంగా సోమవారం నాడు లోకేష్‌ని మర్యాద పూర్వకంగా కలసి నారు రాష్ట్రంలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని కావున అంబేద్కర్ రాజ్యాంగం అమలు, రాష్ట్రాభి వృద్ధిమీ వల్లే సాధ్యమనిమీరు అధికారంలోకి వస్తేనే అంబేద్కర్ రాజ్యాంగం అమలు అవుతుందన్న ధృడ సకల్పం తో లోకేష్ గారికి అంబేద్కర్ చిత్రపటాన్ని అందించారు అదేవిధంగా ఆయన సాను కూలంగా స్పందిస్తూ తప్పక మన ప్రభుత్వమే వస్తుం దని అంబే ద్కర్ రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తామని దళిత సోదరులకు అండగా ఉంటామని ఆయన అన్నారు.

నేడు శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల



తిరుమల, జూలై 17, మనం న్యూస్: భక్తులకు సౌకర్య వంతంగా ఉండేలా టీటీడీ షెడ్యూల్ ప్రకారం తిరుమల శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్ల కోటాను విడుదల చేస్తోంది. ఇందులో భాగంగా అక్టోబరు నెలకు సంబంధించిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళపాదపద్మారాధన ఆర్జిత సేవల ఆన్ లైన్ లక్కీడిప్ కోసం నేడు ఉదయం 10 గంటల నుండి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. లక్కీడిప్ లో టికెట్లు పొందిన భక్తులు సొమ్ము చెల్లించి వాటిని ఖరారు చేసుకో వాల్సి ఉంటుంది. కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజ ల్ సేవ, సహస్రదీపాలంకార సేవాటికెట్లను జూలై 21వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. అక్టోబరు నెల ఆంగప్రదక్షిణం టోకెన్ల కోటాను జూలై 24వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. భక్తులు ఈ విషయాలను గమనించి వెబ్ సైట్‌లో సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని కోరడమైనది.

ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే నీకు లక్ష ఓట్లు మెజారిటీ వచ్చిందా..?

- కుప్పం ప్రజలు జగన్ కే మద్దతుగా ఉంటున్నారు
- కుప్పం లో పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి

కుప్పం, జూలై 17, మనం న్యూస్: చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా కొనసాగిన సమయంలో కూడా లక్ష ఓట్లు మెజార్టీ వచ్చిందా కుప్పం ప్రజలను మోసం చేయడం అయనకు అలవాటు అయ్యిందని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి తెలిపారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని నిర్వహిస్తున్న ప్రజా పథం కార్యక్రమం భాగంగా సుడిగాలి పర్యటన చేశారు. సోమవారం నాడు ఉదయం మోడరన్ కాలనీ, డీకే పల్లి, ఎంఫ్‌సి కళాశాలలో జరిగిన సభలో ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి,ఎంపి రెడ్డప్ప ఎమ్మెల్సీ భరత్ ప్రశాంగించారు. ఎం ఫ్ సి ఒకేషనల్ కళాశాల లో నాడు నేడు పథకం లో భాగంగా సుమారు 20లక్షలతో నీటి శుద్ధి ప్లాంట్ ను మంత్రి పెద్దిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభం చేశారు. అనంతరం 13వ వార్డులో ప్రభుత్వం పక్క ఇండ్లు నిర్మాణం చేసుకొన్నా లబ్ధిదారులను ప్రత్యేకంగా అభినందిస్తూ వారికి ధ్రువీకరణ పత్రాలు అందించారు. ప్రజలను

ఉద్దేశించి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ కుప్పం నియోజక వర్గంలో ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ప్రజలందరు బలపరు స్తున్నారని తెలిపారు. చంద్రబాబుకు నియోజకవర్గం రోజు రోజుకి ప్రజా ఆదరణ తగ్గుతుందని ఆ విషయం ఆయనకు తెలిసి మేక పోతు గంభీర్యం ప్రదరిస్తున్నారని ఆయన తెలిపారు. కుప్పంలో వైకాపా అభ్యర్థికి లక్ష ఓట్లు మెజార్టీ రావడం జరుగుతుందని మరో రెండు నెల ల్లో కుప్పం నియోజకవర్గం కు సాగు, త్రాగు నీరు అందించే హంద్రీ నీవా కాలువ ద్వారా నీటిని తీసుకువస్తామని తెలిపారు. జగనన్న ప్రభు త్వంలో పెద్దల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు

వైభవంగా అమ్మవారికి పొంగళ్లు

రామసముద్రం, జూలై 17, మనం న్యూస్: మండలంలోని గుంతల పేట గ్రామం నందు వెలసి ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి ఉత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా జరి గాయి. ఉదయం అమ్మవారికి అభిషేకాలు అర్చనలు విశేషాలంకరణ నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించా రు.వచ్చిన భక్తులు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు.నిర్వహణ మాట్లా డుతూ శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి ఆషాడ మాసంలో అమా వాస్య రోజున ఆమె జయంతి ఉత్సవాలను నిర్వహించుకుంటా మని అది మా పూర్వీకుల నుంచి ఆనవాయితీగా వస్తుందని ఉదయం నుంచి మహిళలు ఉపవాసాలతో దీక్ష చేసి ఇల్లు వాకళ్ళు శుభ్రం చేసుకుని ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి ఉపవాసాలతో అమ్మవారికి పొంగళ్ళు పెట్టేందుకు ఆనవాయితీగా వస్తుందని తెలిపా రు.గంపలను ప్రత్యేకంగా పూజించి మేల తాళాలతో బాణాసంచా పేలుస్తూ డప్పు వాయిద్యాలతో గ్రామం నుండి ఆలయ ప్రాంగానికి చేరుకొని అక్కడ ప్రత్యేకంగా స్వయంగా మహిళలే ఉపవాసాలతో పొంగళ్లను వండి అమ్మవారికి సమర్పి స్తారు.అలా చేయడం వల్ల అమ్మవారి ఆశీస్సులు పొంది మంచి ప్రాప్తి కలుగుతుందని భక్తుల నమ్మకం.అమ్మవారి దర్శనం కోసం మండల నలుమూలల నుంచి భక్తులు పాల్గొ న్నారు. అనంతరం ఆలయ ఆవరణంలో భజన కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు టి నారాయణ, అరుణ్ కుమార్, శివరాం బాబు,గంగాధర,చౌడప్ప, వెంకటేష్, వెంకటర మణ,హరి ప్రసాద్,వీర భద్రప్ప, వెంకటరమణ, ముని రామప్ప, కార్తీక్ తరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన రామకుప్పం వైసిపి నేతలు

రామకుప్పం, జూలై 17, మనం న్యూస్ : రామకుప్పం మండల వై సి. పి నేతలు సోమవారం కర్ణాటకరాష్ట్రం రాజుపేట రోడ్డులో రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలసి ఘన స్వాగతం పలికారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుప్పం పర్యటన సందర్భంగా మార్గం మధ్య రాజుపేట రోడ్డులో రామకుప్పం వైఎస్ఆర్ సీపీ నేతలు ఘనంగా స్వాగతం పలికి ఈసందర్భంగా మండల అభివృద్ధికి మరింత నిధులు కేటాయించాలని జడ్పిటిసి సభ్యుడు నితిన్ రెడ్డి మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందిం చిన మంత్రి త్వరలోనే రామకుప్పం మండలం అభివృద్ధికి నిధు లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో జడ్పిటిసి సభ్యులు నితిన్ రెడ్డి,ఎంపీపీ సుబ్రహ్మణ్యం,సందిల్, మండల పార్టీ కోకన్వీనర్ చంద్రారెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ అప్పి, కేశవరెడ్డి,రామిరెడ్డి ఉన్నారు.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన సింగిల్ విండో చైర్మన్ తిమ్మోజి గౌడు

కుప్పం, జూలై 17, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ సంబంధించి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని సింగిల్ విండో చైర్మన్ తిమ్మోజి గౌడు ఆర్ ఎన్ బి గెస్ట్ హౌస్‌లో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు.

కుల మత పార్టీ లకతీతంగా సంక్షేమ

పథకాలు అందిస్తున్న జగనన్న : ఉప ముఖ్యమంత్రి

- కుప్పం అభివృద్ధికి కట్టుబడి ఉన్న ముఖ్యమంత్రి కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి రెవెన్యూ డివిజన్‌ను ప్రకటించిన ముఖ్యమంత్రి
- రాష్ట్ర విద్యుత్, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ, భూగర్భ గనుల శాఖ మంత్రి

కుప్పం, జూలై 17, మనం న్యూస్ : కుల మత పార్టీలకతీతంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. నారాయణస్వామి అన్నారు. సోమవారం కుప్పం ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల నందు రూ.24 లక్షలతో రక్షిత మంచి నీటి ప్లాంట్ ను రాష్ట్ర విద్యుత్, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, చిత్తూరు ఎంపి ఎన్. రెడ్డెప్ప, జెడ్పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎం ఎల్ సి భారత్, సిపాయి సుబ్రమణ్యం లతో కలసి ఉప ముఖ్య మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కుల మత పార్టీలకతీతంగా సంక్షేమ పథకా లను అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రం లోని అన్ని సామాజిక వర్గాలకు రాజకీయ సమానత్వం కల్పించారని అన్నారు. అణగారిన వర్గాల అభ్యు న్నతికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. రాష్ట్ర విద్యుత్, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ, భూగర్భ గనుల శాఖ మంత్రి మాట్లాడుతూ కుప్పం అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డికి కట్టుబడి ఉన్నారని, కుప్పం నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ కుప్పం రెవెన్యూ డివిజన్ ను ఏర్పాటు చేశారని, కుప్పం పట్టణం అభివృద్ధి కొరకు మున్సిపాలిటీగా ప్రకటించడం జరిగిందని, తెలిపారు. కుప్పం నందు సంక్షేమ కార్యక్రమాలకు సమాంతరంగా అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి కంప్యూటరు బటన్ నొక్కి డిబిటి పద్ధతి ద్వారా, నాన్ డి బి టి పద్ధతి ద్వారా మహిళలు, రైతులు ఇలా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రజల ఇంటి ముగిటికే సంక్షేమ పథకాలను అంది స్తున్న ఘనత ముఖ్యమంత్రిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డా. సుధీర్, రేస్కో ఛైర్మన్ సెంథిల్ కుమార్, కుప్పం ఎంపిపి అశ్విని, 12, 13 వార్డు కౌన్సిలర్లు మాధవి, హంస, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలను రీ ఓపెన్ కాకుండా చూడాలి

- జగనన్న సురక్ష క్యాశీపులందు ఇచ్చే సర్టిఫికెట్లు గురించి ప్రజలకు తెలపాలి
- పంచాయతీ రాజ్ శాఖ ద్వారా నిర్మించే భవనాల నిర్మాణ పనులను సకాలం లో పూర్తి చేయాలి.
- జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు

చిత్తూరు, జూలై 17, మనం న్యూస్ : జగనన్నకు చెబుదాం,స్పందన అర్జీలు రి ఓపన్ కాకుండా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివా సులు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా సచివాల యంలోని సమావేశం హాల్ నందు డి ఆర్ ఓ, యన్.రాజశేఖర్‌తో కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఆర్‌డిఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారు లు, మునిసిపల్ కమీషనర్లు, తహసీల్దార్లు, ఎంపిడిఓలుతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జగన న్నకు చెపు దాం, స్పందనలో వచ్చిన అర్జీలు రీఓపెన్ కాకుండా సాధ్యమైనంత వరకు తగ్గించడానికి ఎంపీడీవోలు మండల తహశీల్దార్లు ప్రయత్నం చేయాలని, రి ఓపన్ అయ్యిన వాటిని 24,48 గంటల లోపల సంబందితా అర్జీదా రునితో మాట్లాడి వారికి ఎండార్స్మెంట్ ఇవ్వాలని, పరిష్కరించడంతో పాటు అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏకి పోకుండా రీఓపెన్‌కి అవకాశం లేకుండా పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. మండల వారీగా ఈ కేవైసీ వంద శాతం ఆడిట్ పూర్తి చేయాలని, సచి వాలయ సిబ్బంది ఈ కె వై సి చేసిన తర్వాత మళ్ళీ ఒక సారి తహశీల్దార్ల, యం పి డి ఓ లు వేరిఫికేషన్ చేసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ఈ కేవైసీ మంగళవారం సాయంత్రం కల్లా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. కొన్ని మండలాలలో వంద శాతం పెండింగ్ లో ఉందని, మండలాల అధికారులు పై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బదిలీలు అయిన వీఆర్వోలు వెంటనే కొత్త మండలాల్లో జాయినింగ్ అవ్వాలని, ఇంకా జాయినింగ్ అవ్వని వీఆర్వోల సంబంధించి రిపోర్టును మంగళవారం మధ్యాహ్నం కల్లా జేసీ గారికి అందజేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. జగనన్న సురక్ష క్యాంపులు సంబంధించి ఈ నెల 29 వరకు మనకు షెడ్యూల్ ఉందని చాలావరకు అన్ని పూర్తి చేయడం జరిగిందని,ఇంకా చేయవలసిన సచివాలయ లకు సంబంధించి మండలలో తహశీల్దార్లు, ఎంపీడీవోలు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సంబందితా అధికారులను ఆదేశిం చారు. కొన్ని మండలాలకు జగనన్న సురక్ష క్యాంపుల కు వెళ్లినప్పుడు అక్కడ ప్రజలు ఏ ఏ సర్టిఫికెట్లు ఉచితంగా అందజేస్తారని విషయాలు ప్రజలకు తెలియలేదని చెప్పడం జరిగిందని, అలా కాకుండా జగనన్న సురక్ష క్యాంపులో మనం ఏ ఏ సర్టిఫికెట్లును అందజేయగలము వాటి గురించి ప్రజలకు పూర్తి అవగాహన కలిగించాలన్నారు. సచివాలయ సర్వే సులకు సంబంధించిన పేమెంట్స్ ఇంకా చాలా మండలాల్లో పెండింగ్ ఉందని వెంటనే చెల్లించేలా తహసీల్దార్లు, ఎంపీడీవోలు,మున్సిపల్ కమిష నర్ల దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి గురువారం సాయంత్రానికల్లా పేమెంట్ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా ఏపీ సేవా సర్వీసులకు సంబంధించి పెండింగ్ లేకుండా ఈ వారం లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.పంచాయతీ రాజ్ శాఖ ద్వారా గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డాక్టర్ వైయ స్సార్ హెల్త్ క్లినిక్ లు,డిజిటల్ లైబ్రరీస్ నిర్మాణ పనిల పురోగతికి సంబంధించి నిర్దేశించిన సమయానికి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఈ సమా వేశంలో సి పి ఓ.ఉమాదేశవి, ఆర్ బి, ఇరిగేషన్,ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ ఈ లు ఉమామహేశ్వర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి,శంకర్ బాబు, హౌసింగ్, డ్వామా పిడీలు పద్మనాభం, గంగాభవాని, జిల్లా వ్యవసాయ, పశుసంవ ర్ధక శాఖల అధికారులు మురళీకృష్ణ, ప్రభాకర్,డిపిఓ లక్ష్మీ, ఎ డిఎల్‌డిఓ లు రవికుమార్, ఉమాదేవి, డీఎస్ ఓ.శంకర్ తదితరులు అధికారులు పాల్గొన్నారు.

నలుగురికి కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జేసి

చిత్తూరు, జూలై 17, మనం న్యూస్ : జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ ఉత్తర్వుల మేరకు కారుణ్య నియామకాల ద్వారా నలుగురు అభ్యర్థులను జిల్లాలోని వివిధ శాఖలలో నియమిస్తూ కారుణ్య నియామక పత్రాలు అందజేయడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు తెలిపారు. సోమవారం స్పందన హాల్ నందు డిఆర్ఓ యన్. రాజశేఖర్ కలసి నలుగురికి ఉద్యోగ నియామకం పత్రాలను జేసి అందజేశారు. ఇందులో భాగంగా సి.దివాకరరెడ్డిని డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కార్యాలయం చిత్తూరు, జూనియర్ సహాయకు లుగా, వి.అప్రిన్‌ను వైద్య ఆరోగ్యశాఖ, వైద్య విధాన పరిషత్ కార్యాలయం చిత్తూరులో జూనియర్ సహాయకులుగామ, కె.ఆర్షద్ అలీ, కె.ప్రసాద్‌ను చిత్తూరు ఆర్డిఓ కార్యాలయం ఆఫీస్ సుబార్డినేట్ లుగా నియామిస్తున్నట్లు నియామక పత్రాలను అభ్యర్థులకు అందజేసినట్లు జేసి తెలిపారు.

ఆక్రమణలకు గురైన చెరువులను విఆర్వోలు ప్రతిపాదనలు ఇవ్వాలి

- తహసీల్దారు

రామకుప్పం, జూలై 17, మనం న్యూస్: రామకుప్పం మండలం లో చెరువుల ఆక్రమణలను తొలగించేందుకు వీఆర్వోలు ప్రతిపాద నలు సిద్ధం చేయాలని సోమవారం జరిగిన వీఆర్వోల సమీక్ష సమావే శంలో తహసీల్దార్ మురళి వి. ఆర్వోలకు సూచించారు జిల్లా కలెక్టర్ సగిలి సన్మోహన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు రూపొంది స్తున్నట్టు తెలిపారు అదేవిధంగా ఉచిత బియ్యం సరఫరా కార్యక్రమా న్ని రాష్ట్ర ప్రభుత్వం 19వ తేదీ వరకు పొడిగించిందని తెలిపారు రామకుప్పం చెన్నారెడ్డిపల్లి గ్రామాలలో రీ సర్వే పనులపై తాసిల్దార్ సమీక్ష జరిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ దిలీప్ ఆనంద్. మహేష్ విఆర్వోలు మహేంద్ర కుమార్ సూరి ఆశాలత విఆర్వోలు అందరూ పాల్గొన్నారు

స్పందనకు 308 అర్జీలు

చిత్తూరు, జూలై 17, మనం న్యూస్ : స్పందనలో వచ్చే న అర్జీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే స్పందన హాల్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు,డి.ఆర్.ఓఎన్. రాజశేఖర్,డిప్యూటీ కలెక్టర్ భువాని,ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి తో, కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం: 308 అర్జీలు రాగా

ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు.....

రెవెన్యూ శాఖకు సంబంధించి 200, ఎండోమెంట్ 1, జిల్లా ఎంప్లాయ్ మెంట్ 1, జిల్లా పంచాయతి శాఖ 1,పోలీసు శాఖ 4, డి ఎస్ ఎల్ ఓ 1, డి ఎస్ ఓ 1, జిల్లా విద్యాశాఖ 1, డి ఆర్ డి ఏ 1, డి పి ఓ 1,నేషనల్ హై వే 1, ఆర్ టి సి 2, డి యమ్ హెచ్ ఓ 3, నగర పాలక సంస్థ 2, ఎస్ పి డి సి ఎల్ 1, హౌసింగ్ శాఖ 7, డి సి హెచ్ ఎస్ 1, డి యఫ్ ఓ 1, యస్ సి కార్పొరేషన్ 1, ఐ పి ఆర్ 7, డి సి ఓ 10, పెన్షన్, రేషన్ కార్డులు ఇతరులు 60. అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు, జిల్లా జాయింట్ కలెక్టర్, డి.ఆర్.ఓకు తమ వినతులను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ సమీక్షిస్తున్నారని, జిల్లా అధికారులు వచ్చిన అర్జీల మీద సత్వరం చర్యలు గైకొని పరిష్కరించాల్సిందిగా జేసి జిల్లా అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా స్పందన

చిత్తూరు ,జూలై 17, మనం న్యూస్ : స్పందన ఫిర్యాదుల పరి ష్కారంలో అలసత్వం చేయకండి. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో 28 ఫిర్యాదులను స్వీకరించిన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎల్. సుధాకర్ మరియు ఎస్.ఇ.బి. అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మి. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదు లన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మరియు ఎస్.ఇ.బి. అడిషనల్ ఎస్పీ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన కార్యక్ర మం నిర్వహించి ప్రజల నుండి 28 ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా అడిషనల్ ఎస్పీను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ ఫిర్యాదులకు స్పంది స్తూ అడిషనల్ ఎస్పీ బాధితుల ఎదుటే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేశారు.

హోరాహోరీగా జరిగిన వాలీబాల్ టోర్నమెంట్

- నాని మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్

రామసముద్రం, జూలై 17, మనం న్యూస్: మండల కేంద్రంలోని దిగువ హరిజనవాడ నందు ఆనంద్ బాబు (నాని) మొదటి వర్ధంతి జ్ఞాపకార్థంగా వాలీబాల్ టోర్నమెంట్ రెండు రోజుల పాటు జరిగింది. ఈ మెగా వాలీబాల్ టోర్నమెంట్ కు కర్ణాటక మరి యు తమిళనాడు, ఆంధ్ర రాష్ట్రాల నుండి చాలా టీములు వాలీబాల్ టోర్నమెంట్లో పాల్గొన్నాయి.ఈ టోర్నీని తిలకించడానికి చుట్టూ ప్రక్కల ప్రాంతాల నుండి ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే మొదటి బహుమతి బెంగళూరు టీమ్, రెండవ బహుమతి, రామ సముద్రం ఆర్గనైజింగ్ టీము, మూడవ బహుమతి అడ్డగల్లు టీములు గెలుపొందారు. వీరికి బహుమతి ప్రదానం నాని తల్లిదండ్రులు, వారి తమ్ముడు ,కొమ్ము నారాయణ స్వామి, బాలాజీ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ఘనంగా శ్రీ చౌడేశ్వరి జయంతి వేడుకలు

గోరంట్ల జూలై 17 మనం న్యూస్ : చౌడమ్మ లేక చౌడేశ్వరి రాయల సీమలో తొగుట వీర క్షత్రియ లనుబడువారిచే కొలువబడుచున్న శక్తి. చండి, చాముండి, చౌడేశ్వరి, త్రిపురసుందరి, భగళాముఖి, చాముండేశ్వరి అను పేర్లతో పిలవబడుచున్నది. శ్రీ చౌడేశ్వరి జయంతి సందర్భంగా పట్టణంలోని శ్రీదేవాంగ ఈశ్వర కళ్యాణమండపంలో శ్రీ ఉమా రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.. ఉదయం నుండే అమ్మవారిని వివిధ రకాల పుష్పాలు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ముఖ్యంగా చౌడేశ్వరి దేవి అమ్మవారు తోగటవీర క్షత్రియుల ఆరాధ్య దైవం. కొలిచేవారికి కొంగు బంగారం.ఆషాడమాసం చివరి రోజైన అమావాస్యను పురస్కరించు కొని అమ్మవారికి పసుపు, కుంకుమలతో అర్చన చేసి, సుగంధ ద్రవ్యాలతో అవప్రద స్నానం చేయించారు. అమ్మవారికి ఉదయమే పంచామత అభిషేకం చేసి నియమ నిష్ఠలతో ఉపవాస దీక్షతో చేనేత పట్టుచీరను అమ్మవారికి అలం కరించి షోడశోపచార పూజ, మహా నైవేద్యం, మహా మంగళహారతి, తీర్థ ప్రసా దం అందజేశారు.తదనంతరం సువాసిని పూజచేసి పసుపు, కుంకుమ, పూలు, గాజులు, వస్త్ర తాంబూలాలను ముత్తయిదువులకు అందజేశా రు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అమ్మవారి జయంతి అంగరం గ వైభవంగా నిర్వహించడం జరిగిందని,పట్టణ ప్రజలకు మరియు చుట్టు ప్రక్కల గల మండలాల గ్రామాల ప్రజలందరికీ అమ్మవారి కరుణాకటాక్షాలు కలిగి ప్రజలందరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కల గాలని, వర్షాలు బాగా కురిసి పాడిపంటలు బాగా పండాలని లోకేశ్వరి అయిన చౌడేశ్వరి దేవిని కోరుకుంటున్నామని వారు తెలిపారు. తరువా త ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమా నికి అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

శ్రీనివాస సేతు ఈ నెలాఖరుకు సిద్ధం కావాల్సిందే

- కమిషనర్ హరిత

తిరుపతి కార్పొరేషన్, జూలై 17, మనం న్యూస్: తిరుపతి శ్రీనివాస సేతు తుది దశ పనులను ఈ నెలాఖరు లోపల ఖచ్చితంగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్, తిరుపతి స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ ఎం.డి హరిత ఆదేశాలు జారీ చేశారు. తిరుపతి స్మార్ట్ సిటీ అధికారులతో సోమవారం సాయంత్రం నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించిన కమిషనర్ హరిత మాట్లాడుతూ తిరుపతిలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీనివాస సేతు మూడు దశల్లో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకు రావడం జరిగిందని, తుది దశ పనులు రైల్వే బ్రిడ్జి వద్ద జరుగుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ ఆ పనులను వెంటనే ఈ నెలాఖరులోపల పూర్తిచేసి రేపు నెల మొదటి వారంలో జరిగే ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాల్సిందిగా తెలిపారు. అదేవిధంగా శ్రీనివాస సేతుపై ఆకర్షణీయమైన లైటింగ్లు ఏర్పాటు చేయాలని, చక్కని సుందరీకరణ పెయింటింగ్స్ వేయించాలన్నారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటి జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఆప్కాన్ సంస్థ ప్రతినిధి స్వామి, ఏయికామ్ ప్రతినిధి బాలాజీ పాల్గొన్నారు.

పంచాయితీకి పిలిచి.. మూకుమ్మడిగా దాడి

- ఐదుగురికి తీవ్ర గాయాలు

మదనపల్లె క్రైమ్, జూలై 17, మనం న్యూస్ : భార్యాభర్తల పంచా యితీకి ఇంటికి పిలిచి గొడవ పెట్టుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య మాటా మాటా పెరగడంతో ఘర్షణకు దారితీసింది. ఇందులో భాగంగా కొందరు వ్యక్తులు ఆగ్రహావేశాలతో ఐదుగురిపై మూకుమ్మడిగా దాడి చేశారు. సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన చిన్నరా మాంజులు కుమారుడు చంద్రశేఖర్ కొంతకాలంగా మదనపల్లెలో నివాసం ఉంటూ టీ దుకాణం నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో 9 ఏళ్ల కిందట మదనపల్లె పట్టణంలోని చంద్రాకాలనీకి చెందిన హేమలతతో వివా హమైంది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. కాగా మూడు నెలల కిందట కాపురంలో మనస్పర్ధలు రావడంతో హేమలత అలిగి పుట్టింటికి వెళ్ళిపో యింది. దంపతుల కాపురాన్ని చక్క దిద్దాలనే ఉద్దేశంతో హేమలత కుటుంబ సభ్యులు సోమవారం ఎద్దల సమక్షంలో పంచాయతి పెట్టారు. చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను పంచా యితీకి పిలిచారు. ఇంట్లో పంచాయితీ జరుగుతుండగా ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసు కోవడంతో ఘర్షణకు దారి తీసింది. దీంతో ఆవేశానికి గురైన హేమలత కుటుంబ సభ్యులు అరుణ్ కుమార్, వంశీ, కృష్ణ, రాఘవేంద్ర, బ్రహ్మ, సురేష్, ఆనంద్, వారి అనుచరులు మరికొందరు కలసి కత్రు, రాళ్లు, ఇనుప రాడ్లతో చంద్రశేఖర్ కుటుంబ సభ్యులపై మూకుమ్మడిగా దాడి చేశారు. ఇందులో చంద్రశేఖర్(33), ఇతని కుటుంబ సభ్యులు రామాం జులు(60), రాజశేఖర్ (30), పార్వతి(38), పుష్పలత(52)లు తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసుదర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ పోలీసులు చెప్పారు.

ఎమ్మెల్యే చెవిరెడ్డిపై విరుచుకుపడ్డ టిడిపి నాయకులు

- ప్రమాణానికి మేము సిద్ధం.. మరి మీరు సిద్ధమా...!
- మొక్కల కుమార్ రాజారెడ్డి

చంద్రగిరి, జూలై 17, మనం న్యూస్ : చంద్రగిరి నియోజవర్గంలో ఇసుక, గ్రావెల్, భూ దందాలు విచ్చలవిడిగా దోచుకుంటున్నారని, టిడిపి సీనియర్ నాయకులు మొక్కల కుమార్ రాజా రెడ్డి తీవ్రస్థాయిలో ఎమ్మెల్యే చెవిరెడ్డి పై విరుచుకుపడ్డారు. సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ ఇసుక మాఫియా కి నీకు ఎలాంటి సంబంధం లేదని నీ ఆత్మ సాక్షిగా ప్రమాణం చేయగలవా అని ప్రశ్నించారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మేము ప్రమాణం చేయడానికి సిద్ధం మీరు సిద్ధమా.... గతంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి మీ ఆస్తులు విలువ ఎంత...? ఈరోజు మీ ఆస్తులు విలువ ఎంత...? ఎన్నడు లేని విధంగా 2019 ఎన్నికల తర్వాత స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి అక్రమాలు పెరిగిపోయాయని ఆరోపణ చేశారు. రెడ్డివారిపల్లె, నాగయ్య గారి పల్లె, రామిరెడ్డి గారి పల్లె స్వర్ణముఖి నది లో ఇసుక అక్రమ రవాణా ను గ్రామస్తులు, టిడిపి నాయకులు అడ్డుకుంటే మహిళలు, యువకులపై నాన్ బెయిలబుల్ కేసులతోపాటు ఐపీసీ సెక్షన్ 143,147, 341, 427,436,506,ఆర్/డబ్ల్యు 149 నమోదు చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించి, సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఇసుక అక్రమ రవాణా పై పోరాటం చేస్తామని తెలిపారు. చంద్రగిరిలోని సహజ సంపదను అక్రమంగా సంపాదించి, రాజకీయ లబ్ధి పొందావని అన్నారు. నియో జ వర్గంలోని నీవు చేసే అక్రమ దందాలు, అరాచకాలు ప్రజలు చూస్తున్నారని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ బాష, సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, లంకెల లలిత, ప్రవీణ్ రాయల్, రాజుల వినోద్ కుమార్ రెడ్డి, కాపు వీధి సునీల్, సక్కూరు ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీ సమస్య మా పరిష్కారం హెల్ప్ లైన్ నెంబర్

తిరుపతి, జూలై 17, మనం న్యూస్: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు 12 వార్డ్ కార్పొరేటర్ ఎస్ కే బాబు జన్మదిన సందర్భంగా స్నేహితులు బంధువులు అభిమానులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.పలు ప్రాంతాలలో ఎస్ కే బాబు పుట్టినరోజు సందర్భంగా అభిమానులు కేకు కట్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఇతర ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వార్డ్ లో ఉన్న ప్రజా సమస్యల కోసం తెలియజేయుటకు హెల్ప్ లైన్ ఫోన్ నంబర్ ని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్టిక్కర్లను ఆవిష్కరించారు. ప్రజలు తమ సమస్యలను ఫోన్ నెంబర్కు తెలియజేసిన సమస్య పరిష్కారం కోసం నిర్మిత గడువులోపు పరిష్కరిస్తామని తెలిపారు. తిరుపతి గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ లో ఉన్న రోడ్డు సమస్యను డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే భూమన్ కరుణాకర్ రెడ్డి డిప్యూటీ మేయర్ అభినయ రెడ్డి చొరవ తోపరిష్కరించారని గ్రీన్ పార్క్ జాయింట్ కమిటీ సెక్రటరీ శివ నాగరాజు ఇతరులు జన్మదిన సందర్భంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రీన్ పార్క్ లో ఉన్న ఇతర సమస్యలను కూడా పరిష్కరిం చాలని గ్రీన్ పార్క్ జాయింట్ కమిటీ సెక్రటరీ శివ నాగరాజు కోరారు. జన్మదిన వేడుకలలో భూమన కరుణాకర్ రెడ్డి మేయర్ శిరీష డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, అభినయ రెడ్డి 14 అవార్డు కార్పొరేటర్ రమేష్ బాబు తామర్ల బాబు పలువురు ప్రముఖులు ఎస్కే బాబు గారికి నేరుగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

బిసిల అభ్యున్నతికి సహకరించండి

- జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్

తిరుపతి, జూలై 17, మనం న్యూస్ : బిసిల అభ్యున్నతికి సహకరించాలని రాష్ట్ర ఓబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కోరారు.సోమవారం ఆయన పవన్ కళ్యాణ్ ను తిరుపతి ఎయిర్ పోర్ట్ లో కలిసి వినతి పత్రం సమర్పించారు. బిపి మండల్ ఇచ్చిన 40 సిఫార్సులను ఇప్పటి వరకు అమలు చేయలేదని ఈ సందర్భంగా బడి సుధాయాదవ్ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. రేపు జరగనున్న ఎన్డీఏ సమావేశంలో బిపి మండల్ సిఫార్సులు అమలయ్యేలా కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. అలాగే జనసేన అజెండాలో కూడా బిసిల అభ్యున్నతికి పెద్ద పీఠ వేసి, బిపి మండల్ ఇచ్చిన సిఫార్సులు అమలయ్యేలా హామీ ఇవ్వాలని ఈ సందర్భంగా బడి సుధాయాదవ్ కోరారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ కూడా సానుకూలంగా స్పందించారు.జనసేన పార్టీ ఎప్పటికీ బిసిల అభ్యున్నతికి కృషి చేస్తుందని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.బిపి మండల్ సిఫార్సులను కేంద్రం దృష్టికి తీసుకువెళతానని పవన్ కళ్యాణ్ చెప్పడంపై బడి సుధాయాదవ్ హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా చౌడమ్మ తల్లి జయంతి వేడుకలు

- ప్రత్యేక పూజలలో పాల్గొన్న బొమ్మన శ్రీరామిరెడ్డి

గార్లదిన్నె, జులై 17 మనం న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్‌లోని శ్రీ నందవరం చౌడమ్మ తల్లి జయంతి మెత్సవ కార్యక్రమంను ఆలయ కమిటి సభ్యులు మరియు చౌడమ్మ తల్లి భక్తాదులు ఘనంగా నిర్వహించారు.అమ్మవారికీ ప్రత్యేకమైన పూలతో అలంకరించారు. ప్రత్యేకంగా చౌడమ్మ తల్లికి ఆకు పూజా కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి పూజా కార్యక్రమంలో డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామ్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.బొమ్మన శ్రీరామ్ రెడ్డిని ఆలయ కమిటి సభ్యులు శాలువాతో సన్మానించి తీర్థ,ప్రసాదాలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు వాసు, శ్రీనాథ్, ఆదినారాయణ, నరసయ్య, నరసింహుడు, మధు, హరి, మార్కెట్ యార్డు డైరెక్టర్ నీలం శివశంకర్ రెడ్డి,వైకాపా నాయకులు బాలకష్ణ,చాగంటి సుబ్బారెడ్డి మరియు భక్తాదులు, మండల ప్రజలు పాల్గొనరు.

వైభవంగా చౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు

ఉరవకొండ, జులై 17, మనం న్యూస్ : పట్టణంలో శ్రీచౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు సోమవారం వైభవంగా జరిగాయి. శ్రీ ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారిని ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి దర్శించుకున్నారు. పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు మాజీ ఎమ్మెల్యే కి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచి లలిత,కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు,పార్టీ పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడు బసవరాజు, వార్డు సభ్యులు పద్మావతి, నాయకులు ఓబన్న, ఆటో శీనా,లక్కా ఎర్రిస్వామి, చిన్న భీమా, ఓబులేసు,పెద్దెతూరు సర్పంచి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బోలెరో వాహనం బోల్తా డ్రైవర్‌కి గాయాలు

ఉరవకొండ, జులై 17, మనం న్యూస్ : ఉరవకొండ మండలం చిన్నముష్టూరు సమీపంలోని కల్లంబండ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. బోలెరో వాహనం అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో డ్రైవర్ కి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108 అత్యవసర వాహనానికి సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది క్షతగాత్రున్ని ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు.

సర్వసభ్య సమావేశం విజయవంతం

బుచ్చినాయుడు కండ్రిగ, జూలై 17, మనం న్యూస్: బి.ఎన్ కండ్రిగలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుబ్బలక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మార్కెటింగ కమిటీ చైర్మన్ ఉగ్గుమూడి సంధ్య సంధ్య పాల్గొన్నారు ఈ సమావేశంలో ఎంపీపీ సుబ్బలక్ష్మిమాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి అనేక సమస్యలును అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు స్పందిస్తూ మండలంలో ఉన్నటువంటి ఎంపిటిసిలు, సర్పంచ్‌లు సూచించినటువంటి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అరణి విద్యానాథ్ రెడ్డి. మండలం ఎంపీపీ ఎం సుబ్బలక్ష్మి, ఉపాధ్యక్షులు ముని కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు కే మునిమ్మ, కంచన పుత్తూరు ఎంపీటీసీ కె చందన, ఆలతూరు ఎంపీటీసీ కొగిల వరలక్ష్మి. నేర్పకోట ఎంపిటిసి జి రమణమ్మ, కాటూరు ఎంపీటీసీ ఎం రవి, ఆర్ అనంతపురం ఎంపిటిసి. పుట్టయ్య. ఎక్స్ అఫీషియల్ సభ్యులు ఇమామ్ భాష. మండలాధికారులు ఎంపీడీఓ డివి నరసింహారావుఎమ్మార్వో భార్గవి అధికారులు మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జగనన్నకు స్వాగతం పలుకుదాం రండి

- ఎంపీ గురుమూర్తి
- నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధర్వంలో సమీక్షా సమావేశం

తిరుపతి, జూలై 17, మనం న్యూస్ : ఈ నెల 21వ తారీకు వెంకటగిరి నియో జవర్గంలో నేతన్న నేస్తం పథకం కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేస్తున్న సందర్భంగా గూడూరు నియోజకవర్గానికి సంబంధించి విద్యానగర్ లోని నేదురుమల్లి కళాభవన్ లో నియోజవర్గంలోని నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అందరూ కలిసి కట్టుగా పని చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు నేదురుమల్లి అభిమానులు బారీగా విచ్చేశారు. నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉంటానని వెంకటగిరి నియోజకవర్గం మాత్రమే కాకుండా ఎప్పటిలానే గూడూరు నియోజకవర్గం ప్రజలకు కూడా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈనెల 21 తేదీన జరుగు ముఖ్యమంత్రి బహిరంగ సభను అందరు కలిసి జయప్రదం చేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురళీధర్ పాల్గొన్నారు.

ప్రజాశ్రేయసు కోసమే జగనన్న సురక్షా కార్యక్రమం

- ఎం. పి. పి సుబ్రహ్మణ్యం

రామకుప్పం, జూలై 17, మనం న్యూస్: రామకుప్పం మండలంలోని ముద్దనపల్లి సచివాలయంలో సోమవారం జగనన్న సురక్షా కార్యక్రమంలో భా గంగా 11 రకాల సేవలకు సంబందించి ఉచితంగా ధ్రువప త్రాలు అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో కుల ధృవీక రణ పత్రాలు 210 , ఆదాయ ధ్రువీకరణ పత్రాలు 210 , కు టుంబ సభ్యుల ధృవీకరణ పత్రాలు 03, బియ్యం కార్డులు 03, మరియు ఆధార్ మొబైల్ నెంబర్ లింక్ 16, మొదలైన సేవల ధృవపత్రాలు మొత్తంగా 507 అందించడమైనది ఈ కార్యక్రమం లో నియోజక వర్గ స్థాయి ప్రత్యేక అధికారి శ్రీ చిన్నారెడ్డి మం డల స్థాయి ప్రత్యేక అధికారి పురుషోత్తం మండల ఎంపీపీ సుబ్ర మణ్యంజడ్. పి.టి.సి నితిన్ రాఘవ్ రెడ్డి ,స్థానిక సర్పంచ్ షేక్ సికిందర్ ఎం.పి.టి.సి మంజునాథ్ మండల కన్వీనర్ బాబు రెడ్డి మండల కో కన్వీనర్ చంద్రారెడ్డి ఎంపిడిఓ రాధాకృష్ణ తహ సీల్దారు మురళీ వార్డు సభ్యులు మరియు ఇతర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

శోభాయమానంగా పుష్పపల్లకీ సేవ

- శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప అభయం

తిరుమల,జూలై 17, మనం న్యూస్: తిరుమల శ్రీవారి ఆలయంలో సోమవారం సాయంత్రం సాలకట్ల ఆణివార ఆస్థానం సందర్భంగాపుష్పపల్లకీసేవ వైభవంగా జరిగింది. వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన పల్లకీపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు అభయమిచ్చారు. పల్లకీ మందు భాగంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, పక్క భాగంలో ద్వాపరయుగంలో చిన్నికృష్ణులు, వెనుక భాగంలో తమలపాకుల ప్రత్యేక అలంకరణలో హనుమంతుని ప్రతిమ లను కొలువుదీర్చారు. 6 రకాల సంప్రదాయ పుష్పాలు, 6 రకాల కట్ ఫ్లవర్స్ కలిపి మొత్తం ఒక టన్ను పుష్పాలు వినియోగిం చారు. ఈరోడ్ కు చెందిన దాత శ్రీ సెంగుట్టువన్ సహకా రం తో పల్లకీ పుష్పాలంకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీటీ డీ ఈఓ ఎ వి.ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు మూరంశెట్టి రాములు,ఆ లయ డెప్యూటీ ఈవో శ్రీ లోకనాధం, ఎస్ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, పేష్కార్ శ్రీహరి, ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, విజిఓ బాలిరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు..

విద్య, వైద్యం, అభివృద్ధికి జేసీకి వినతి పత్రం

పత్తికొండ, జూలై 17, (మనం న్యూస్) : నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ పట్టణంలో,విద్యా, వైద్యం, అభివద్ధికి, నోచు కోవడం లేదని స మస్యలపై సోమవారం కర్నూలులో జిల్లా జాయింట్ కలెక్టర్ కు జనసేన పార్టీ ఆధ్వ ర్యంలో వినతి పత్రం అందజేసారు. ఈ సంద ర్భంగా పత్తికొండ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు సి జి రాజశేఖర్ మాట్లా డుతూ పత్తికొండలో ప్రధానంగా మూడు సమస్యలు న్నాయని 1 విద్యలో భాగంగా ఆదర్శ పాఠశాలలో, గత సంవత్సరం నుంచి టీచర్లు లేకపోవడంతో విద్యార్థులు జీవితాలు నాశనం అవు తున్నాయి. ఇప్పుడు స్కూల్లో ఆరు మంది పైగా స్కూల్ నందు టీచర్స్ లేరు కంప్యూటర్ కోర్సుకు సంబంధించిన ఉపాధ్యాయులు లేరు అందు వలన ఆ స్కూల్లో చదువుతున్న 700 మంది విద్యా ర్థులు చదువుకోలేక ఇబ్బందులు పడుతు న్నారు, మరి కొందరు విద్యార్థులు చదువు కోలేక విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారు, మోడల్ స్కూలుకు పిల్లలను పంపలేక టీ షులు తీసుకొని వేరే ప్రైవేటు స్కూల్ నందు జాయినింగ్ చేస్తున్నారు, వెంటనే స్కూల్ నందు టీచర్స్ కొరత లేకుండా చూడాలని కోవడం జరిగింది అలాగే వైద్యం పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం లేదు,ముఖ్యంగా పత్తి కొండలో 30 పడకల ఆసుపత్రి కావడంతో, చుట్టుపక్కల గ్రామాల వారు పత్తి కొండ ఆస్పత్రికి వివిధ రకాల వైద్యం కోసం వస్తు న్నారు, రాత్రి సమయంలో వైద్యులు లేక రోగులు అత్యవసర ప్రజలు ఇబ్బంది పడు తున్నారు, ఏదైనా అత్యవసరం అయితే, ఆదోని, లేక ,కర్నూలుకు తరలిస్తున్నారు, ఇక్కడ వైద్యం అందక మార్గం మధ్యలో చాలామంది మరణిస్తున్నారు,పత్తికొండ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు జరుగు తాయని,తీసిన డ్రైనేజీ కాలువ ఇంతవరకు పూర్తి చేయకపోవడం ద్వారా, వివిధ షాపు లు వారు, ఇంటి లోపలికి వెళ్లే కుటుంబ స భ్యులు, ఇబ్బంది పడుతున్నారు, ఎక్కువగా వద్దులు చిన్నపిల్లలు రాత్రి సమ యంలో కాలవలో కింద పడి, ప్రమాదాలు గురవుతు న్నారు, ప్రస్తుతం పనులు జరగకపోవడంతో తీసిన కాలువ డ్రైనేజీ నిర్మాణ పనులు చేప ట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం, పత్తికొండలో ఉన్న సమస్యలను పరిష్కరిం చాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌కు విన్నవించారు అలాగే రెండు వారాల క్రితం పత్తికొండ ఆర్డీఓకి కూడా సమస్యలు తెలియజేశం కానీ ఇంత వరకు పరిష్కరించలేదు, వెంటనే సమస్య లు పరిష్క రించాలని,

జనసేన పార్టీ తరపు న కోరారు లేనియెడల జనసేన పార్టీ ఆధ్వ ర్యంలో నిరసన కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నాయకాల బాబ్జి, రెడ్డి పోగు నాగరాజ్, వెంకటేష్, రాఘవేంద్ర, రంగన్న,తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో ఎంఈవో కునుకు

మంత్రాలయం, జూలై 17, (మనం న్యూస్): ప్రజా సమస్యలను పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్ ప్రతి సోమవారం వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తుంటారు. అయితే సోమ వారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా మంత్రా లయం తహసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో ఎంఈఓ- 2, రాఘున్న కునుకు తీసిన సంఘటన పలువురిని ఆశ్చ ర్యానికి గురి చేసింది. విద్యాభివద్ధికి సంబంధించిన విషయాలను పై అధికారుల దష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉండగా, ఎంఈఓ సమస్యలను గాలికి వదిలి హాయిగా కునుకు తీస్తూ కాన్ఫ రెన్స్‌లో ప్రజల కంట పడ్డారు. విద్యాధికారులే ఇలా నిద్ర మత్తులో తూగితే విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఎంత్కైనా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాలు బంద్

నందికొట్కూరు ప్రతినిధి, జూలై 17, (మనం న్యూస్): నీరు ప్రకతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారము. ఈ సష్టిలో జీవరాశుల మనుగడకు నీరే ప్రాణాధారం. జలం లేనిదే జీవం లేదు. విత్తనములు, ఎరువులు, పురుగుమందుల డీలర్ల అసోసియేషన్, నందికొట్కూరు వారి ఆధ్వర్యంలో వర్షం కురిసేందుకు వరుణ దేవుని కరుణాకటాక్షాలు కోసం దంతాల లింగమయ్య స్వామి, గంగమ్మ తల్లికి పూజా కార్యక్రమాలు జూలై 18, 2023 మంగళవారం నాడు నంద్యాల జిల్లా, కొత్తపల్లి మండలం, పాతమాడుగుల గ్రామ శివార్లలోని నల్లమల అటవీ ప్రాంతంలోని దంతాల లింగమయ్య స్వామి ఆలయంలో దాదాపుగా 300 మంది పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వ హించబోతున్నామని అందుకు గాను మంగళవారం ఫెర్టిలజర్స్, పెస్టిసిడ్స్ మరియు సీడ్స్ దుకాణాలు బంధు నిర్వహిస్తున్నమని నందికొట్కూరు ఫెర్టిలైజర్, సీడ్స్ అసోసియేషన్ సెక్రటరీ సగినేల అచ్చన్న తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ వర్షాలు సమద్ధిగా కురవాలని రైతులకు పంటలు బాగా పండాలని బాగా అభివద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ భక్తి శ్రద్ధలతో స్వామి వారికి నైవేద్యం సమర్పించి పూజా కార్యక్రమాలు సజావుగా జరుపుతున్నామన్నారు. పూజా కార్యక్రమాలు ఉదయం 8 గంటలకు పూజలు ప్రారంభమై మధ్యాహ్నం 12 గంటలకు మహాప్రసాదం తో మొదలై సాయ త్రం 4 గంటలకు ముగుస్తాయన్నారు. ఉదయం 8 గంట లకు పూజా కార్యక్రమంలో దంతాల లింగమయ్య స్వామి వారికి అభి షేకం నిర్వహిస్తాము. అభిషేకం అనంతరం వంటలు వండుకుని విందు భోజనం ఏర్పాటు చేస్తామని ఈ పూజా కార్యక్రమంలో అనేక మంది రైతులు, ప్రముఖులు కూడా పాల్గొంటారన్నారు. నందికొట్కూరు పట్టణం లోని అన్ని విత్తన ములు, ఎరువులు మరియు పురుగు మందుల దుకాణాలు బంద్ చేస్తామని అన్నారు. రైతు సోదరులు ఈ విషయాన్ని గ్రహించి ఎవరూ కూడా జూలై 18వ తేదీ 2023 మంగళవారం నాడు విత్తన ములు ఎరువులు, పురుగుమందులు కొనుగోలు నిమిత్తం నంది కొట్కూరు పట్టణమునకు రాకూడదని ప్రత్యేకంగా తెలుపు తున్నామని అన్నారు.

యువకుడు దారుణ హత్య

- మద్యం ఇప్పించాలంటూ స్నేహితుడిన్నే గొంతు నులిమి చంపిన మిత్రుడు

కోసిగి, జూలై 17, (మనం న్యూస్) : అందరూ చూస్తూ ఉండ గానే గొంతునులిమి చంపిన సంఘటన ఆదివారంనాడు రాత్రి కోసిగి మండలం, నేల కోసిగి గ్రామంలో చోటు చేసుకునింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు మేరకు గ్రామానికి చెందిన దొడ్డి చిన్న బసప్ప, దుబ్బారి ఈరన్న (25) లు ఇద్దరు స్నేహితు లే. పగ లంతా తమపనులు చేసుకొని సాయంత్రం గ్రామంలోని రచ్చ బండ వద్ద కలుసుకొని వీలు దొరికి నప్పుడల్లా ఇద్దరు కలసి మద్యం తాగేవాళ్ళు. ఇందులో భాగంగా మతుడు దుబ్బరి ఈరన్నను దొడ్డి చిన్న బస్సప్ప మద్యం ఇప్పించాలని కోరగా ,అందుకు నాతో డబ్బులు లేవని మద్యం ఇప్పించలేను అని చెప్పిన వినకుండా మాటమాట పెరిగి ఈరన్న పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దొడ్డి చిన్న బసప్ప అందరూ చూస్తూ ఉండగానే గ్రామం నడి బొడ్డులో ఈరన్నను గొంతు నులిమి హత్య చేశాడు. గ్రామ స్తులు ఏమి జరుగుతుందోనని తెలుసుకొని తెరుకునే లోపే ఈరన్న ప్రాణాలు గాలిలో కలసి పోయాయి.జరిగిన సం ఘటనను తెలుసుకొని వెంటనే పక్క వీధిలో ఉన్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని చికిత్సకై కోసిగి ఆసుప త్రికి తర లించారు. అయితే పరీక్షించిన వైద్యులు అప్పటికే మతి చెంది నట్లు తెలిపారు. బాధితుల పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్ట్ మార్టం నిమిత్తం మతదేహాన్ని ఆదోని ఆసుపత్రికి తరలించారు. కాగా మతుడికి బార్య లింగమ్మ ఉంది. ప్రస్తుతం తాను 5నెలల గర్భతి అని తెలిసింది.అయితే నిందితుడు దొడ్డి చిన్న బస్సప్పను పోలీసులు అదుపులోకి తీసుకొని జరిగిన హత్య పై విచారిస్తున్నట్లు తెలిసింది.

శంకుస్థాపన కార్యక్రమం వాయిదా

మంత్రాలయం, జూలై 17, మనం న్యూస్ : నేడు జరగవలసిన 108 అడుగుల శ్రీ రాముని విగ్రహం ఏర్పాటుకు కేంద్ర రెమంత్రి అమిత్ షా చేతులు మీదుగా వర్చువల్ గా జరుగనున్న శంకుస్థాపన కార్యక్రమం వాయిదా పడినట్లు శ్రీ మఠం అధికారులు , జై శ్రీ రాం ఫౌండేషన్ వారు సోమవారం ప్రకటన విడుదల చేశారు. కేంద్ర రె మంత్రి అమిత్ షాకు ప్రభు త్వ సమావేశాలు ఉండడంతో వాయిదా వేయడం జరిగిందని, మరల ''ఈనెల 24 తేదిన శంకుస్థాపన కార్య క్రమం ఉంటుందని మఠం అధికారులు తెలిపారు.

విలేకరి మధుపై దాడికి పాల్పడిన

వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి

- ఏపీయూడబ్ల్యూజే

పత్తికొండ, జూలై 17, (మనం న్యూస్): నంద్యాల జిల్లా, మహానంది మండలం వార్త విలేఖరి మధు పై జరిగిన సంఘటన తెలుసుకొని పరామ ర్శించడానికి వెళ్లిన ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు భాష్యం మధుసూదనపై దా డికి పాల్పడిన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రె డ్డి ప్రధాన అనుచరుడైన వైసీపీ నేత వీరారె డ్డి పైన అలాగే వారి అనుచరుల పైన తక్షణ మే కేసు నమోదు చేసి,కఠినంగా శిక్షించాల ని ఏపీయూడబ్ల్యూజే పత్తికొండ నియోజక వర్గం అధ్యక్షులు ఏం.సాల్ రంగడు డిమాం డ్ చేశారు. సోమవారం ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ పిలుపుమేరకు ప్రజా సంఘా ల ఆధ్వరంలో పెద్దహెత్తున స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నుండి నాలుగు స్తంభాల కూడలి వరకు పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.ఏ పీయూడబ్ల్యూజే ని యోజకవర్గ గౌరవ అధ్యక్షులు యం.రంగ న్న అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమ ని కి ముఖ్య అతిథు లుగా సిపిఐ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య తెలు గుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ముత్యాల తిరుపాలు. టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, సిపిఎం పార్టీ నాయ కులు దస్తగిరి లోక్ సత్తా పార్టీ నాయకులు ఆనందాచారి కాంగ్రెస్ పార్టీ నా యకులు నాగరాజు పాల్గొన్నారు అనంత రం వారు మాట్లాడుతూ రాష్ట్రం లో వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విలేక రులపై రోజు రోజుకు దాడులు పెరగడంతో వార్తలు రాయాలన్నా భయాందోళనకు గురి కావలసిన పరిస్థితి ఈ ప్రభుత్వంలో చవి చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా విధులు ని ర్వహిస్తున్న పాత్రికేయులపై దాడులు చేయ డమే కాకుండా విలేకరుల పైన అక్రమ కేసు లు నమోదు చేయడం పరిపాటిగా మారింద న్నారు వార్త రిపోర్టర్ మధు పైన దాడి చేసి న వై సీపీ నేత వీరారెడ్డి,ఆయన అనుచరు లపై

ఎస్సీ,ఎస్టీ,హత్యాయత్నం కేసు నమో దు చేయాలని,దాడికి పాల్పడిన వారిని వెం టనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వా రు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యా ప్తంగా ఏపీయూడబ్ల్యూజే,ప్రజా సంఘాల ఆ ధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకలు నిరాహార దీక్షలు చేపడతామని వారు వైసిపి ప్రభు త్వాన్ని హెచ్చరించారు.అనంతరం రెవెన్యూ డివిజన్ అధికారి మోహన్ దాస్ కు,డిఎస్పి శ్రీని వాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల అధ్యక్షులు రాజ సాహెబ్. ఏపీయూడ బ్ల్యూజే జిల్లా నాయకులు జే.రాజేష్ గౌడ్, ఇర్ఫాన్,వి హ నుమంతు. యం.నాగరాజు, మధుబాబు, చిన్నగిడ్డయ్య, జర్నలిస్ట్ జేఏసి నాయకులు, రాముడు.రామాంజనేయులు,ఏపీయూడ బ్ల్యూజే మండల అధ్యక్షులు మధుగౌ డు,అ శోకు తేజ, పాలు రంగన్న.పకీరప్ప.మంజు నాథ్, హరిబాబు,నూర్ బాషా.పవన్.రవి చంద్ర. నూర్ ,తాజ్ మహమ్మద్.రాజ్ గోపాల్, రాజు, కౌలుట్ల. రవి.కారుమంచి. తిమ్మయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పులి కొండ, సురేంద్ర.తదితరులు పాల్గొన్నారు.

మధుమణి ఉచిత చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్సల శిబిరం ప్రారంభం

- మధుమణి ఆసుపత్రి సేవలను ప్రశంసించిన ప్రజాప్రతినిధులు

నంద్యాల ప్రతినిధి, జూలై 17, మనం న్యూస్ : నంద్యాల మధుమణి నర్సింగ్ మే ఆధ్వర్యంలో గత 32 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత శస్త్ర చికిత్సల శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం మధుమణి నర్సింగ్ మే సమావేశ భవనంలో జరిగింది. ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి,శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కష్ణ అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో శిబిర నిర్వాహకులు డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ నాగమణి,డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ వారం రోజులలో యభై లక్షల విలువ చేసే వందకు పైగా చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్సలను పూర్తి ఉచితంగా చేస్తున్నామని, వారం రోజులపాటు ఓపీ సేవలు ఉచితంగా అందించి మందులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు .

ఈ వారం రోజుల పాటు నిర్వహించే శస్త్ర చికిత్సలను తమతోపాటు దేశంలో పేరెన్నిక గన్న చెవి ముక్కు గొంతు నిపుణులు పాల్గొని చేయడం జరుగుతుందని తెలిపారు. పార్లమెంట్ సభ్యులు పోచ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ వరుసగా 32 సంవత్సరాల పాటు ఉచిత శస్త్ర చికిత్సల శిబిరం నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ మధుసూదన రావు నంద్యాలలో కోట్లాది రూపాయల విలువ చేసే అత్యంత ఆధునిక పరికరాలతో నగరాలలోని కార్పొరేట్ స్థాయి వసతు లతో ఆసుపత్రి ఏర్పాటుచేసి సాధారణ ప్రజానీకానికి అందు బాటులో వైద్యం అందించడం అభి నందించదగిన విషయమన్నారు. నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ మణిదీప్ పేదలకు ఖరీదైన ఉచిత శస్త్ర చికిత్సల సేవలు అందించడం ఈ ప్రాంత ప్రజలకు గొప్ప వరం అన్నారు.ఆరోగ్యశ్రీ వసతులతో కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు చేసే రాష్ట్రంలోని కొన్ని ఆసుపత్రుల్లో మధుమణి

ఆసుపత్రి ఒకటి కావడం రాయలసీమ ప్రాంత ప్రజల అదష్టం అన్నారు. రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రవికష్ణ మాట్లాడుతూ డాక్టర్ మధుసూదన్ రావు గారు అందించిన ఉచిత వైద్య సేవలకు గుర్తింపుగా ఈనెల జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా భారతీయ వైద్య సంఘం జాతీయస్థాయి పురస్కారం ప్రకటించిందని తెలిపారు. డిసెంబర్ 28వ తేదీ కేరళలో జరగనున్న జాతీయ స్థాయి ఐఎంఏ సదస్సులో ఈ అవార్డును ఐఎంఏ జాతీయ అధ్యక్షులు అందజే స్తారని తెలిపారు. డాక్టర్ మధుసూదన్ రావు వైద్య సేవలు వైద్య రంగానికి గర్వకారణం అన్నారు. ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా ఐదు మందికి వినికిడి యంత్రాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగమణి,డాక్టర్ మణిదీప్, డాక్టర్ మధుప్రీతిలతో పాటు, మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ రెడ్డి, డాక్టర్ సహదేవుడు,మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వరరెడ్డి, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జఫరుల్లా, కార్యదర్శి డాక్టర్ చంద్రశేఖర్, కోశాధికారి డాక్టర్ పనిల్, డాక్టర్ రోహిత్, మధుమణి కుటుంబ సభ్యులు ప్రణీత్, సింధూ, ప్రముఖ వ్యాపారవేత్తలు బొగ్గరపు నాగరాజు, చిత్తలూరి శేషఫణి, చిత్తలూరి రాంప్రసాద్, చిత్తలూరి రామ చంద్రయ్య, ఉచిత శస్త్ర చికిత్స శిబిరంలో ఆపరేషన్ చేయించుకోబోయే ప్రజలు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. మధుమణి ఆసుపత్రి తరుపున ప్రజా ప్రతినిధులను ఘనంగా సత్కరించారు.

మున్సిపల్ పారిశుధ్య ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

కర్నూలు సిటీ, జూలై 17, (మనం న్యూస్) : కర్నూల్ నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పారిశుద్ధ కార్మికులతో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య గారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 2019 సంవత్సరం పాదయాత్ర సంద ర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు మున్సిపల్ పారిశుద్ధ్య ఔట్‌సోర్సింగ్ కార్మికులను అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేస్తామని ఉద్యోగుల సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తామని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఎన్నో రకాల హామీలను ఉద్యోగులకు ఇచ్చి, ఈరోజు ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఉద్యోగులు కార్మికుల కు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. పర్మనెంట్ కార్మికులకు గత రెండు సంవత్సరాలుగా డిఏ బకాయిలను, సరెండర్ లీవ్ వేతనం బకా యిలను వెంటనే ఇప్పించాలన్నారు. పారిశుద్ధ్య టైం స్కేల్ కార్మికులకు, కేర్ టేకర్, మరుగుదొడ్లు శుభ్రం చేయు కార్మికులను పర్మినెంట్ చేయాలని అన్నారు. హెల్త్ కార్డులను ఎపిజిఎల్ఐ బాండ్లను వెంటనే ఇప్పించాలని అన్నారు. నగరంలో మున్సిపల్ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి,మున్సిపల్ కాలనీ ఏర్పాటు చేయాలని అన్నారు. మున్సిపల్ కార్మికులు కుటుంబా లతో గడపడానికి ప్రతి ఆదివారం పూర్తి సెలవును ఇవ్వాలని అన్నారు. లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉదతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి చంద్రశేఖర్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులగం మదిలేటి, ఏఐటీయూసీ డిప్యూటీ సెక్రటరీ రామాంజనేయులు, సాయిలు, బాబులాల్, శివకుమార్, మాణిక్యం, సవారి, నాగశేషులు, జమీల్, ఆనంద్, స్వాములు, నాగరాజు, అయ్య గారు, రామకష్ణ, సుశీలమ్మ, లక్ష్మీ, పీటర్, శివయ్య ఎల్లమ్మ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

విలేకరిపై దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలి

- క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

జూపాడుబంగ్లా, జూలై 17, (మనం న్యూస్) : మహానందిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కవరేజ్ చేసేందుకు వెళ్లిన వార్త పత్రిక విలేకరి మధు పై కొందరు వైసీపీ నాయకులు దాడి చేయడం దారుణమైన విషయమని, దాడి చేసిన వారిపై %ఎ, ర్% అట్రాసిటీ కేస్ నమోదు చేసి అరెస్ట్ చేయాలని సీపీఐ జిల్లా నాయకులు ఎం. రమేష్ బాబు అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయం లో వారు మాట్లా డుతూ రాష్ట్రంలో కొందరు రాజకీయ గుండాలు పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారని, నిత్యం పత్రికా విలేకరులపై దాడులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని తక్షణమే అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సమక్షంలో వైసీపీ నాయ కుడు ఒంటెద్దు వీరారెడ్డి అతని అనుచరులు మధు అనే విలేఖ రిపై దాడి చేయడం హెయమైన చర్య అన్నారు .మా పైనే వార్తలు రాస్తావా, చంపుతాము అనీ బెదిరింపులకు పాల్పడటం సిగ్గు చెట్టైన్ విషయమ న్నారు.సాక్ష్యత్ ఎమ్మెల్యే, అధికారులు సమక్షంలో న్యూస్ కవరేజ్ కి వెళ్ళిన వార్త రిపోర్టర్ మధు పై వైసీపీ నాయకులు దాడి చేయడం నియంత పాలనకు నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే ముందు జరిగిన కూడా నోరు మెదపడం లేదంటే శాంతిభద్రతల పర్య వేక్షణ ఏ విధం గా ఉందో అర్థం అవుతుందన్నారు.తక్షణమే పత్రికా విలేఖరి మధుపై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేస్, క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో జర్నలిస్టు సంఘాల భాగస్వామ్యంతో ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.. ఈ కార్యక్ర మంలో సీపీఐ నాయకులు వహిదూదిన మాగబుల్ బాషా, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

దళిత ఎమ్మెల్యేకు మంత్రి రోజా క్షమాపణ చెప్పాలి

- బీఎస్పీ పార్టీ డిమాండ్

నందికొట్కూరు టౌన్, జూలై 17, (మనం న్యూస్) : నంది కొట్కూరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా స్థానిక దళిత ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్ కు వెంటనే క్షమా పణ చెప్పాలని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మంత్రి రోజాకు వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. సొంత నియో జకవర్గంలో దళిత ఎమ్మెల్యేకు తెలియకుండా ప్రభుత్వ అభివద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం చేసిన క్రీడాశాఖ మంత్రి రోజా వెంటనే స్థానిక దళిత ఎమ్మెల్యే కు క్షమాపణ చెప్పాలని బహుజన సమాజ్ పార్టీ నంద్యాల జిల్లా ఇన్చార్జి లాజరు, నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జియల్ స్వాములు డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లా డుతూ నందికొట్కూరు నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు స్థానంలో ఎస్సీ ఎమ్మెల్యేకు తెలియకుండా ప్రోటోకాల్ పాటించకుండా ఈ నెల15 న నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాలు క్రీడల మంత్రి ఆర్.కె.రోజా ప్రారంభోత్సవం చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. రిజర్వుడు స్థానాలు రాజ్యాంగం కల్పించిన హక్కులని ఆ హక్కులను కాలరాశి రాజ్యాంగాన్ని అపహాసం చేశారని ఎమ్మెల్యే కే గౌరవం లేకుండా చేస్తున్నారంటే గ్రామాల్లో మండలాల్లో అగ్రకుల నాయకులు దళిత ఎంపీపీ ,జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచులకు ఏమాత్రం గౌరవిస్తారో ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీలు అర్థం చేసుకోవాలని, గతంలో ఒక సందర్భంలో రోజా కార్యకర్తలను ఉద్దేశించి దగ్గరికి రండి మేము ఎస్సీ లమ కాదు అని మాట్లాడిన తీరు దళితుల పట్ల ఏమా త్రం గౌరవం ఉందో అర్థం చేసుకోవాలని ,రాష్ట్రంలో ఉన్న దళితులు గమనించాలని, 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో ఆయా ఎస్సీ నియో జకవర్గాల్లో స్వతంత్ర భావజాలం ఉండి ప్రజలకు సేవ చేసే నాయ కులు రావాలని , అగ్రకుల పార్టీలకు తొత్తులుగా కొనసాగే కంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సమన్యాయం జరిగే బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేయాలని నియోజకవర్గంలో ప్రోటోకాల్ పాటించకుండా అభివద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి ఆర్.కె.రోజా ఎమ్మెల్యే కు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బహుజనులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

విద్యార్థుల సమస్యలను పట్టించుకోని వార్డెన్ ప్రమీలను సస్పెండ్ చేయాలి

- వార్డెన్ ప్రమీలను, ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ మద్దిలేటిని సస్పెండ్ చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తాం

కర్నూలు సిటీ, జూలై 17, (మనం న్యూస్) : కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం లో ఉన్న సంక్షేమ బాలుర,బాలికల వసతి గహాల విద్యార్థుల సమస్యలను గాలికోదిలేసిన వార్డెన్ ప్రమీలను, తక్షణమే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు డి.సోమన్న, ఈ.శ్రీరాములు గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఓర్వకల్లులోని సాంఘీక సంక్షేమ వసతి గహాల్లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని అన్నారు. వసతి గహ విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా, వాటిని గాలికొదిలేసి, వార్డెన్ ప్రమీల వ్యక్తిగత కార్యకలాపాలకు మొగ్గు చూపుతున్నారని అన్నారు. విద్యార్థులు ఏమైనా సమస్యలు విన్నపించు కోవాలంటే అందు బాటులో ఉండరని అన్నారు.వసతి గహంలో అంతర్గత వ్యక్తులను నియమించుకోని విద్యార్థులను విచక్షణా రహితంగా కొట్టించడం జరుగుతుందని అన్నారు. వార్డెన్ ప్రమీల నిర్వహించాల్సిన విధులన్నీ ఆమె భర్త అనధికారికంగా హాస్టల్ లో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. వంట పనులు కూడా ఒకరికి బదులుగా ఇంకొకరు చేస్తున్నారని అన్నారు. ఏఐఎస్ఎఫ్ గా వసతి గహ విద్యార్థుల సమస్య లు తెలుసుకునేందుకు వెళ్తే,సమస్యలు ఎక్కడ గుట్టురట్టు అవుతాయో అనే భయంతో అనుమతి లేకుండా హాస్టల్ లోకి ప్రవేశించారని, పోలీస్ వారికి సమాచారం ఇచ్చి,ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ మద్దిలేటి మీరు ఏ హాస్టళ్లకు వెళ్లకూడదని, వెళ్తే మీపై కేసులు మీ పైన కేసులు నమోదు చేయిస్తామని భయభ్రాంతులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ మద్దిలేటి ముడుపులు తీసుకొని ఓకే వార్డెన్ కు రెండు లేదా మూడు హాస్టల్లో ఇంచార్జ్ గా ఇస్తున్నారని అన్నారు. ప్రమీల మద్దిలేటి సక్రమంగా విధులు నిర్వహించకుండా ఇతర కార్య కలాపాలకు పాల్పడుతూ, అవినీతికి తెరలేపుతున్నారని అన్నారు. కావున తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వీరిద్దరిని సస్పెండ్ చేసి వసతిగహంలో నెలకొన్న సమస్యల ను తక్షణమే పరిష్క రించాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉదతంగా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి, ఏఐఎస్ఎఫ్ నాయకులు విజయ్, రమేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులపై అక్రమంగా పెట్టిన 145 సెక్షన్ కేసులను ఎత్తి వేయాలి

కర్నూలు సిటీ, జూలై 17, (మనం న్యూస్) : పెద్దకడబూరు, మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో సర్వేనెంబర్ 177 /1 , 177/3ఎ 177/3బి, 174 /3, 174/1 లలో గల భూ సమస్యను పరిష్కరించాలని, ప్రభుత్వ అసైన్డ్ భూమిలో అనేక సంవత్సరాలుగా సాగు చేస్తున్న రైతులపై 145 సెక్షన్ ఎత్తి వేయాలని సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి స్పందనలో జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మునెప్ప, జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, పెద్దకడబూరు సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుకుంట గ్రామంలో అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ అసైన్డ్ భూములు సాగు చేసుకుంటూ జీవిస్తున్న 13 ఎకరాల భూమిని 100 ఎకరాల లక్ష్మన్న తన పేరున పట్టాలు పట్టించుకొని అమ్ముకోవడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకిస్తూ ఆదోని సబ్ కలెక్టర్ దగ్గర ఆర్ ఓ ఆర్ కేసు నమోదు చేశారన్నారు. పెద్దకడబూరు తహసీల్దార్ ఆ భూములను సర్వే చేసి, ఈ భూములు ప్రభుత్వ అసైన్డ్ భూములు గనుక ఎవరూ అమ్మరాదు, కొనరాదు అని తేల్చి చెపుతూ, లక్ష్మన్న అనే వ్యక్తి అక్రమంగా పట్టాలు పొందారని, అవి చెల్లవని తేల్చారని తెలిపారు. ఈ వివాదం కేసు నడుస్తున్న సమయంలో ఇరువర్గాల మధ్య ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండానే పెత్తందార్ల ఒత్తిడితో తహసీల్దార్, ఎస్ఐ శ్రీనివాసులు అన్యాయంగా సాగులో ఉన్న రైతులు భూమిల్లోకి పోరాదని 145 సెక్షన్ విదిస్తూ పోలీసులు ఇవ్వడం చాలా అన్యాయమని, తక్షణమే అన్యాయంగా పెట్టిన 145 సెక్షన్ ను ఎత్తి వేసి సాగు చేస్తున్న పేద రైతులకు భూములను సాగచేసుకొనుటకు అవకాశం కల్పించాలని, జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఇందుకు స్పందించిన జాయింట్ కలెక్టర్ కల్లుకుంట భూమి సమస్యపై తక్షణమే ఆర్ ఓ ఆర్ కేసు డిస్ బోస్ చేసి వారికి న్యాయం చేయండని స్పందనలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదోని సబ్ కలెక్టర్ కు ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాఫర్ పటేల్, తిక్కన్న, నర్సింహులు, గోపాల్, వీరాంజనేయులు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

వరుణుడి కోసం సిద్దేశ్వరునికి జలాభిషేకం

హోళగుంద, జూలై 17, (మనం న్యూస్) : ఖరీఫ్ మొదలై ఆరు వారాలు గడిచిన వరుణుడు కరుణించక పోవడంతో ఇప్పటికే దాదాపుగా వర్షాలు కురవక రైతులు వేసుకున్న పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొనడంతో సోమవారం వర్షం కోసం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ సిదేశ్వరునికి జలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితులు రేణుక రాద్య ఆధ్వర్యంలో గంగపూజ కార్యక్రమాన్ని చేపట్టి భజన కార్యక్రమంతో సిద్దేశ్వరునికి 108 బిందెలతో జలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశ పారంపర్య ధర్మకర్తలు రాజా పంపన గౌడ, శివశంకర్ గౌడ్, సిద్ధార్థ గౌడ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన

అర్జీలను సత్వరమే పరిష్కరించండి

- జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య

కర్నూలు సిటీ, జూలై 17, (మనం న్యూస్) : జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను సత్వరమే నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ''జగనన్నకు చెబుదాం-స్పందన'' కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లతో కలిసి అర్జీలను స్వీకరించారు ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు. జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య మాట్లాడుతూ పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా వచ్చిన దరఖాస్తులు మళ్లీ రీఓపెనింగ్.. కాకుండా అర్జీదారుడు సంతప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో అందిన సర్వీస్ రిక్వెస్ట్ లకు టోకెన్ జనరేట్ చేసి ఇంకనూ పరిష్కరించని వాటిని వెంటనే పరిష్కరించాలని, జిల్లాలో జరుగుతున్న రీ-సర్వేను స్టోన్ ప్లానిటేషన్ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ''జగనన్నకు చెబుదాం-స్పందన'' కార్యక్రమంలో కొన్ని వినతులు...

కర్నూలు మండలం జొహారాపురం గ్రామ నివాసి టి.విజయుడు మాదిగ నాకు సర్వే నెంబర్ 42/29, 44/4 లలో 5 ఎకరాల 40 సెంట్లు భూమి కలదు. నా భూమిని సర్వే చేయించాలని కోరుతూ అర్జి సమర్పించారు. వెల్దుర్తి మండలం గుంటుపల్లి గ్రామ నివాసి వడ్లమూరి. రాములమ్మ నాకు సర్వే నెంబర్ 340/1 లో 5 ఎకరాల 68 సెంట్ల భూమి కలదు ఆన్ లైన్ లో పొరపాటున నాపేరుకు బదులుగా వేరే వారి పేరు నమోదు చేశారు. అలా కాకుండ నాపేరును నమోదు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సి.బిల్లగల్లు మండలం కొత్తకోట గ్రామం నివాసి బి.శివనాగయ్య నాకు గూడూరు మండలం మల్లాపురం గ్రామ పొలిమేరలో సర్వే నెంబర్ 262 పైకి 2ఎకరాల 94 సెంట్లు భూమి కలదు నా భూమిని వేరేవారు ఆక్రమించు కున్నారని వారిని నివారించాలని కోరుతూ అర్జి సమర్పించారు. ఓర్వకల్లు మండలం పూడిచర్ల గ్రామ నివాసి అహమ్మద్ హుస్సేన్ సాహెబ్ నేను ఎక్స్ సర్వీస్ మెన్ అయినందున రాష్ట్ర ప్రభుత్వం నాకు సర్వే నెంబర్ 402/1లో 5 ఎకరాల భూమిని 2008 వ సంవత్సరములో ఇచ్చియున్నారు. ఇప్పుడు నా భూమి ని రెడ్ మార్క్ లో పెట్టినారు నా భూమిని రెడ్ మార్క్ నుండి తొలిగించాలని కోరుతూ అర్జి సమర్పించారు.

దళిత మహిళలకు ఇచ్చే భూములకు కొత్త చట్టం

కర్నూలు సిటీ, జూలై 17, (మనం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం పేద మహిళలకు పంపిణీ చేసే భూములు ప్రభుత్వం తిరిగి తీసు కోకుండా, అమ్ముకునే సౌలభ్యం లేని కొత్త చట్టం తీసుకువచ్చి మహిళలకు తరతరాలుగా అనుభవించే సంపూర్ణ హక్కు కల్పించాలి అని కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్యకి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ధరూర్ గోపి మాదిగ జిల్లా కన్వీనర్ వెంకటాద్రి మాదిగ, యంఎస్ ఎఫ్ నాయకులు బైరాపురం రాజు మాదిగ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ఉన్నప్పుడు సీమాంధ్రలకు బ్రిటిష్ ప్రభుత్వం వివిధ కుల వత్తుల వారికి దండోరా వేసే వారికి చెప్పులు కుట్టే మాదిగలకు, ఎట్టి మాల,చాకలి, మంగలి, వడ్రంగి కమ్మరి, పూజారులకు సర్వీస్ ఇనమ్ భూములు జీవనోపాధి కొరకు ఇచ్చిన భూములను కొనడం గాని అమ్మడం గాని బ్రిటిష్ పాలనలో జరగలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నీలం సంజీవరెడ్డి ఆయాంలో 1956 ఇనం అభలేషణ్ ఆక్ట్ వచ్చిన తర్వాత కులవత్తుల వారికి ఇచ్చిన సర్వీస్ ఇనం భూములు పూర్తిగా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకుని పట్టాదారు పాసు పుస్తకాలు తెచ్చుకొని కుల వత్తుల వారిని భూములలోనికి రానివ్వకుండా అడ్డుకున్నారు. అదే భూములు నేడుకోట్ల విలువ చేస్తున్న భూములన్ని అగ్రకులాల భూస్వాములు ఆధీనంలో ఉన్నాయని వాటిని విడిపించాలని ప్రభుత్వానికి తెలియజే స్తున్నాం. 1976లో భూ పరిమితి చట్టం అమలు చేయడం ద్వారా భూస్వాముల దగ్గర పరిమితికి మించి ఉన్న భూములను పేదలకు పంపిణీ చేశారు.

ఈ భూములు అన్ని ప్రాంతం కాకుండా ఉండేందుకు గాను పిఓటి యాక్టు 9/21-1-1977లో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన భూములు కొనడం కానీ, అమ్మడం కానీ,చట్టరీత్యా నేరమని ఈ చట్టం తీసుకు రావడం జరిగింది. ల్యాండ్ సీలింగ్ భూములు పేదల అప్పుల పేరుతో ఆ భూములను చట్ట విధంగా భూస్వాములే స్వాధీనం చేసుకుని అక్రమంగా రెవెన్యూ అధికారుల చేత పట్టాదారు పాసుపుస్తకాలు పొంది దళితులకు చెందకుండా దశాబ్దాల కాలంగా భూములలో పేరుతో కోర్టుకు వెళ్లి పేదవారికి భూములు తిరిగి రానీయకుండా వారి పలుకుబడిని ఉపయోగించుకొని పేదవారి కడుపులో కొట్టారని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం ప్రతి దళిత గిరిజన మహిళకు మూడు ఎకరాల భూమిని పంపిణీ చేయాలి. గత కొన్నేళ్లుగా ఎమ్మార్పీఎస్ దళిత మహిళల పోరాటం ఫలితమే రాష్ట్రంలో మహిళల పేదరికం నిర్మూలన కోసం 54 వేల ఎకరాల పైగా అసైన్డ్ లంకా భూములను ప్రభుత్వ పంపిణీ చేసేందుకు నిర్ణయం తీసుకోవడం మేము హర్షిస్తున్నాం. పేదలకు ఇచ్చే భూములను గతంలో లాగా అన్నక్రాంతం కాకుండా 20 సంవత్సరాల తర్వాత అమ్ముకునే అవకాశం లేకుండా తరతరాలుగా భూమి వారి పేరు మీద గాని వారి వారసత్వం పేరు మీద గాని ఉంటేనే మహిళలు ఆత్మగౌరవంగా జీవిస్తారని 20 సంవత్సరాల తర్వాత పేదలకు ప్రభుత్వం ఇచ్చిన అసెండు భూములు అగ్రవర్ణాల చేతులకు పోతాయని అలా కాకుండా అమ్ముకోవడం కొనడం చట్టరీత్యా నేరం ఎందుకు శిక్షలు విధించే విధంగా రెవెన్యూ అధికారులు అక్రమంగా ఆన్లైన్ నమోదు చేయడం ఇష్టరాజ్యంగా పాస్ పుస్తకాలు ఇచ్చే అవకాశం లేకుండా చట్టం తీసుకురావాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాసులు,రాజశేఖర్, సత్యం, అభిలాష్, మధు, నాగ శంకర్, రామంజితదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్, లివింగ్, ఫ్రెండ్‌షిప్, వివిధ యాప్స్‌ను నిషేధించాలి

కర్నూలు సిటీ, జూలై 17, (మనం న్యూస్) : ఆన్లైన్ బెట్టింగ్ లో లివింగ్ ఫ్రెండ్షిప్ యాప్ లతో యువతను ప్రజలను చెడదోలు పట్టిస్తున్న వివిధ యాప్లను నిషేధించి ప్రజలను ఆర్థికంగా మోసపోకుండా చూడడమే కాకుండా ప్రజల ప్రాణాలను కాపాడాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య రెడ్డి గారికి వినతి పత్రం సమర్పించారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు కారుమంచి నగర అధ్యక్ష కార్యదర్శులు బాబయ్య బిసన్నలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సాంకేతిక పరంగా అభివద్ధి చెందుతున్న సందర్భంలో ఆన్లైన్ యాప్స్ వలన చాలామంది అమాయక ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. బెట్టింగ్ యాప్స్ వలన లక్షల మంది యువత క్రికెట్ రమ్మి ఇతర ఆటలకు బెట్టింగ్లు పెట్టి ఆర్థికంగా నష్టపోవడంతో పాటు ఆత్మహత్యలు పాల్పడుతున్నారు. లివింగ్ యాప్ పేరుతో యువతను ప్రధానంగా ఆకర్షించి వీడియోకాలలో రికార్డ్ చేసుకుని బ్లాక్ మెయిల్ చేస్తూ లక్షలాది రూపాయలు ఘరానా మోసగాళ్లు ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారు. ఒంటరిగా ఉన్నారా మీతో ఫ్రెండ్షిప్ చేస్తామని ఫ్రెండ్స్ యాప్ ద్వారా పరిచయాలు పెట్టుకొని ఆ పరిచయాలను ఆర్థికంగా ఉపయో గించుకుంటూ డబ్బులు ఇవ్వకపోతే మీ ఫ్రెండ్స్ కి అశ్లీలతో కూడిన మార్ఫింగ్ ఫోటోలు పంపుతామని బ్లాక్మెయిల్ చేస్తూ ఆర్థిక దోపిడికి పాల్పడుతున్న ముఠాలు సైబర్ నేరాలు పాల్పడుతున్నారు. మీకు లింకు పంపుతున్నాము ఆ లింకును ఓపెన్ చేస్తే మీకు కొంత మొత్తం నగదు వస్తుందని ఆశ చూపి తమ అకౌంట్లో ఉన్న మొత్తం డబ్బుల్ని లాగేసున్నారు. చాలామంది ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడంతో పాటు ఎవరికీ చెప్పుకోలేక తీవ్ర మానసిక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆన్లైన్ మోసాల పైన చర్చించి ఆ యాప్లను నిషేధించడంతోపాటు ప్రజల్లో ఆ యాప్ల వలన నష్టాలపై అవగాహన కల్పించేందుకు తగు చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు.

విలేకరిపై దాడిని తీవ్రంగా ఖండించిన జర్నలిస్ట్ సంఘాలు

కర్నూలు సిటీ, జూలై 17, (మనం న్యూస్) : నంద్యాల జిల్లా మహానంది వార్త విలేఖరి మధుపై కొంతమంది దుండగులు దాడి చేశారు గత కొన్ని రోజుల క్రితం భూ కబ్జాలపై వార్త విలేకరి మధు వార్తలు రాయటంతో అధికార పార్టీ నాయకులు దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది మధు విలేఖరి దాడిపై జర్నలిస్ట్ సంఘాలు తీవ్రస్థాయిలో మండిపడ్డాయి ఇందులో భాగంగా సోమవారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలో ఏపీజేఎఫ్ మరియు ఏపీడబ్ల్యుజేఎఫ్ జర్నలిస్ట్ సంఘాలు కలిసి నిరసన వ్యక్తం చేస్తూ మండల తాసిల్దార్ ఆంజనేయులకు బాధితులను కఠినంగా శిక్షించాలంటూ మెమోరండం ఇచ్చారు అనంతరం పట్టణంలోని సోమప్ప సర్కిల్లో పాత్రికేయులు ఏపీ జె ఎఫ్ శాశ్వత తాలూకా అధ్యక్షులు ఫరూక్ ఏపీడబ్ల్యూజేఎఫ్ తాలూకా అధ్యక్షులు షబ్బీర్ ఆధ్వర్యంలో బైఠాయించారు అనంతరం సోమప్ప సర్కిల్ నుండి గాంధీ విగ్రహం వరకు పాత్రికేయులతో కలిసి ర్యాలీ నిర్వహించారు అనంతరం పితామహుడు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీజేఎఫ్ శాశ్వత తాలూకా అధ్యక్షులు కె.యం.డి ఫారుక్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విలేకరులపై దాడులు ఎక్కువయ్యాయని మండిపడ్డారు. ప్రజలకి ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే పాత్రికేయులపై దాడి చేయటం అమానుషమన్నారు మహానంది వార్త విలేఖరి మధు పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు ఇదే క్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఎమ్మిగనూరు తాలూకా అధ్యక్షులు షబ్బీర్ మాట్లాడు తూ తరచుగా విలేకరులపై దాడులు జరుగుతూ ఉంటే ప్రజా ప్రతి నిధులు మౌనం పాటించడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు నిజాలను నిర్భయంగా రాసే జర్నలిస్టులకు రక్షణ కల్పించే ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు వెంటనే దాడి చేసిన నిందితులను అరెస్టు చేయకపోతే జర్నలిస్టులు అందరూ ఏకమై ఉద్యమాన్ని వద్ధుతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రంగన్న జర్నలిస్ట్ సంఘాల నాయకులు దేవేంద్ర మూర్తి నరసప్ప గోనెగండ్ల గౌస్ రామన్న రాజేష్ అబ్దుల్లా నూర్ సైపుల్ల నాగరాజు శీను ముగతి ఈరన్న ఎరుకల వెంకటేష్ వార్త రామకష్ణ రాజు నందవరం రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ దొంగలు అరెస్ట్

డోన్ , జూలై 17,(మనం న్యూస్) : పట్టణం లోగుత్తి రోడ్ నందు రుద్రాక్ష గుట్ట దగ్గర డోన్ అర్బన్ సి ఐ కె. ప్రవీణ్ కుమార్ , డోన్ ఎస్ ఐ జ. కే. శరత్ కుమార్ రెడ్డి మరియు సిబ్బంది ఐదు మంది, లక్ష్మి నారాయణ,సాయికుమార్, ఉమేష్ చంద్ర, కుమార్, బాలు, వ్యక్తులను పట్టుకొని, పెద్ద మనుషుల సమక్షంలో సదరు వ్యక్తులను విచారించగా, వారు ఇప్పటికి చాలా సంవత్సరాల నుండి చెన్నై, తిరుపతి, గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం, బెంగళూరు మరియు బళ్ళారి ల నందు రద్దీగా ఉన్న ప్రాంతాలలో అదును చూసి సెల్ ఫోన్ లను దొంగిలించేవారని, సదరు దొంగిలించిన సెల్ ఫోన్ లను హైదరాబాద్‌కు తీసుకెళ్ళి ఖాజా నిజాముద్దీన్ అనునతనికి అమ్మేవారని, ఆ విధంగా వారందరూ కలిసి సెల్ ఫోన్ దొంగతనాలు చేస్తూ, సుమారు 3 సంవత్సరాల నుండి ఖాజా నిజాముద్దీన్ అనునతనికి సుమారుగా 2,500 సెల్ ఫోన్ లను అమ్మినారని, వచ్చిన డబ్బులను, వారి జల్సాలకు ఖర్చు చేసి, సదరు వ్యక్తులు గత వారం రోజుల డోన్ నుండి బయలుదేరి చెన్నైకి వెళ్లి అందరు కలిసి 41 సెల్‌ఫోన్ లను దొంగలించినారని, ఆ తరువాత డోన్‌కు వస్తూ, మార్గమద్యమంలో సదరు వ్యక్తులు గుత్తి దగ్గర ఎవరో గుర్తు తెలియయని వ్యక్తి వద్ద సుమారు 25 లీటర్ల నాటు సారాయి కొని, దొంగచాటుగా డోన్ లో అమ్ముకుందామని పాత రంగు డబ్బాలలో పెట్టుకొని వస్తుండగా ఇన్స్పెక్టర్ సదరు వ్యక్తులను అరెస్టు చేసి, ఐదుగురు వ్యక్తుల నుండి 41 సెల్ ఫోన్లను, 25 లీటర్ల నాటు సారాయిని కేసు తదుపరి చర్య నిమిత్తం పంచయతీదార్ల సమక్షంలో ఇన్స్పెక్టర్ స్వాధీనము చేసుకొని, అనంతరం సదరు వ్యక్తులను రిమాండ్ నిమిత్తం రాజశ్రీ డోన్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచడమైనది.

మసీద్ ఇనాం భూములకు పంట సాగు హక్కు పత్రం

- జారీ చేసిన జగనన్న..?



నందికొట్కూర్, జులై 17, (మనం న్యూస్) : ఉమ్మడి జిల్లాల్లో నంద్యాల కర్నూల్. ముస్లిం. మైనార్టీ. స్వయం ఉపాధి కోసం. రోజు ఐదు పూటల నమాజ్ చేసే ముస్లిం పెద్దల కోసం జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక ప్యాకేజీ ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో ఏ ముఖ్యమంత్రి చేయలేనటువంటి ఉడుత సాయం ముస్లింల కోసం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఇనాం భూముల హక్కు దారులు నంద్యాల. కర్నూలు జిల్లా . కర్నూలు మండలం దిగువపాడు గ్రామం జామియా మసీద్ ఇనాం భూములు 36 ఎకరాలు. బ్రాహ్మణ కొట్కూరు పొలిమేరలో ఉన్నాయి. ఈ భూములకు సంబంధించిన వారు ప్రతి సంవత్సరము భూమిశిస్తూ చెల్లించుకుంటూ వచ్చారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఏపీ రాష్ట్రాన్ని ఎందరో ముఖ్యమంత్రులు పాలన సాగించారు. నేటి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, జామియా మసీద్ ఇనామీ భూములకు పంట సాగు హక్కు పత్రం జారీ చేశారు. దీనికి తోడు ఇనామీ భూములకు సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, రైతు భరోసా, ప్రాథమిక సహకార సంఘంలో లోన్లు వంటి పథకాలను వర్తింప చేశారు. నందికొట్కూర్ మండల తాసిల్దారులకు ఉత్తర్వులు జారీ చేశారు. జామియా మసీద్ మురు్తజావాలి. హాలీ మొల్లా. షాజహాన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మసీదు మాన్యం భూములపై ఎంతో శ్రద్ధతో సంక్షేమ పథకాలు అందించి నందుకు వారికి ముస్లిం మైనార్టీలు కతజ్ఞతలు తెలిపారు.

బుమ్రా ఫిట్.. ఐర్లాండ్ సిరీస్

జట్టులో యార్కర్ కింగ్..!

భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా త్వరలోనే జట్టులోకి రానున్నాడు. పూర్తి ఫిట్‌నెస్ సాధించేందుకు ప్రయత్నిస్తున్న అతను ఐర్లాండ్ సిరీస్‌తో మైదానంలోకి దిగనున్నాడు. వెన్నెముక గాయం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ఈ యార్కర్ స్పెషలిస్టు.. ప్రస్తుతం బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో ఉన్నాడు. నిపుణులైన శిక్షకుల మధ్య ఫిట్‌నెస్‌తో పాటు గాయం నుంచి కోలుకునేందుకు వంద శాతం ప్రయత్నిస్తున్నాడు. నిజానికి ఆసియా కప్ టోర్నమెంట్ సమయానికి జట్టులోకి వస్తాడనుకున్న బుమ్రా వేగంగా కోలుకుంటున్నాడు.

ప్రతి రోజు ఎన్సీఏలో ఎనిమిది నుంచి 10 ఓవర్ల పాటు బౌలింగ్ చేస్తున్న ఈ ముంబైకర్.. ఐర్లాండ్ టూర్‌లో భారత జట్టుతో కలిసే అవకాశముంది. రానున్న మేజర్ టోర్నీలను దృష్టిలో పెట్టుకుని ఐర్లాండ్ పర్యటనకు ద్వితీయ శ్రేణి జట్టును ఎంపిక చేసిన సెలెక్టర్లు బుమ్రాకు అవకాశం ఇవ్వనున్నారు.

ప్రసిద్ధ్.. ఫిట్‌నెస్ సాధించేనా..?

గాయం కారణంగా గత ఏడాది సెప్టెంబర్ నుంచి జట్టుకు దూరమైన బుమ్రా.. ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచకప్‌తో పాటు పలు టోర్నీల్లో ఆడలేదు. స్వదేశంలో జరిగే వన్డే ప్రపంచకప్‌లో బుమ్రా కీలకం కానున్న నేపథ్యంలో అతడు త్వరలోనే జట్టులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. గాయం నుంచి వేగంగా కోలుకుంటున్న యువ పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ కూడా ఎన్సీఏలో ఫిట్‌నెస్ మెరుగు పరుచుకుంటున్నాడు.

ఐపీఎల్ 16వ సీజన్‌కు పూర్తిగా దూరమైన ఈ స్పీడ్‌స్టర్ వన్డే ప్రపంచకప్ టోర్నీకి ఎంపికైతే భారత్‌కు అనుకూలించే అవకాశముంది. సెకండ్ పవర్‌ప్లేలో ప్రత్యర్థి బ్యాటర్లను తన స్వింగ్‌తో కట్టడి చేయడంలో కృష్ణ ఉపయోగనున్నాడు. బుమ్రాతో పాటు కృష్ణ జట్టులోకి వస్తే భారత బౌలింగ్‌కు అదనపు బలం చేకూరే అవకాశముంది.

బంగ్లా కెప్టెన్ అరుదైన రికార్డు..

'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు'ల్లో అతనే టాప్

బంగ్లాదేశ్ టీ20 కెప్టెన్ షకిబుల్ హసన్ అరుదైన రికార్డు సాధించాడు. మూడు ఫార్మాట్లలో ఐదు, అంతకంటే ఎక్కువ సార్లు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు గెలిచి తొలి క్రికెటర్గా చరిత్ర సృష్టించాడు. అఫ్గనిస్థాన్తో జరిగిన రెండో టీ20లో అతను రెండు వికెట్లు తీసి, ఆ తర్వాత 18 నాటౌట్తో జట్టును గెలిపించాడు. అందుకని, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్తో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అందుకున్నాడు. టీ20ల్లో షకిబ్కు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' బహుమతి రావడం ఇది ఐదోసారి.

దాంతో, వన్డేలు, టెస్టులు, టీ20లు.. ఈ మూడు ఫార్మాట్లలో ఐదు కంటే ఎక్కువ పర్యాయాలు ఈ ఫీట్ సాధించిన తొలి క్రికెటర్గా రికార్డుల్లోకి ఎక్కాడు. మరో విషయం ఏంటంటే..? భారత జట్టు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ, దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్‌కు సైతం సాధ్యం కాని రికార్డును షకిబుల్ అందుకోవడం విశేషం. బంగ్లా కెప్టెన్ టెస్టుల్లో 5, వన్డేల్లో 7, టీ20ల్లో 5 పర్యాయాలు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు ఎగరేసుకుపోయాడు.

టాప్లో ఉన్నది వీళ్లే

'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అత్యధికంగా గెలిచిన వాళ్లలో విరాట్ కోహ్లీ ముందు వరుసలో ఉన్నాడు. కోహ్లీ ఇప్పటివరకూ 20 సార్లు ఈ అవార్డు అందుకున్నాడు. టెస్టుల్లో 3, వన్డేల్లో 10, టీ20ల్లో ఏడు సార్లు విరాట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్గా నిలిచాడు. రెండో స్థానంలో ఉన్న సచిన్ టెస్టుల్లో 5, వన్డేల్లో 15 సార్లు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' బహుమతి సాధించాడు. షకిబుల్ హసన్ ఇప్పటివరకూ 17 సార్లు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు సొంతం చేసుకున్నాడు. దక్షిణాఫ్రికా మాజీ ఆల్రౌండర్ జాక్వెస్ కలిస్ 15 సార్లు(టెస్టుల్లో 9, వన్డేల్లో 6), శ్రీలంక వెటరన్ ప్లేయర్ సనత్ జయసూర్య 13 సార్లు(టెస్టుల్లో 2, వన్డేల్లో 11) 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకున్నారు.

ఇంటర్ మియామి క్లబ్ నుంచి అపూర్వ స్వాగతం..

వరల్డ్ కప్ హీరో లియోనల్ మెస్సీకి కొత్త క్లబ్ ఇంటర్ మియామి నుంచి అపూర్వ స్వాగతం లభించింది. వేలాదిమంది అభిమానులు ఈ స్టార్ ఫుట్‌బాలర్‌ను చూసేందుకు తరలివచ్చారు. ఈ సందర్భంగా పదో నంబర్ ఉన్న మెస్సీ జెర్సీ విడుదల చేశారు. ఇంటర్ మియామి క్లబ్ అధ్యక్షుడు, సహ యజమాని డేవిడ్ బెక్హమ్ మెస్సీకి పదో నెంబర్ జెర్సీ అందించాడు.

దాంతో, మెస్సీ ఎమోషనల్ అయ్యాడు. ఇన్స్టాగ్రామ్ వేదికగా అందరికీ ధన్యవాదాలు తెలిపాడు. గతంలో పీఎస్జీ క్లబ్కు ఆడిన మెస్సీ ఈమధ్యే ఇంటర్ మియామితో ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. ఫ్లోరిడాలోని ఫోర్ట్ లాడెర్డేల్ ఉన్న ఓ స్టేడియంలో నిన్న రాత్రి మెస్సీ జెర్సీ ఆవిష్కరణ జరిగింది.

ఓవైపు వర్షం కురుస్తున్నా కూడా వేలాది మంది అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వాళ్లు తనపై చూపించిన ప్రేమకు మెస్సీ పొంగిపోయాడు. 'నాకు అపూర్వ స్వాగతం పలికిన మియామి ఫ్యాన్స్కు ధన్యవాదాలు. రాత్రి వర్షంలోనూ మీరంతా నా కోసం వేచి చూశారు. మీ ప్రేమకు, అభిమానానికి థ్యాంక్యూ. అంతేకాదు ఆర్టిస్టులు చాలా అద్భుతంగా పాటలు పాడారు. మీ అందర్నీ మళ్లీ శుక్రవారం కలుస్తాను' అని మెస్సీ ఆ పోస్టో రాసుకొచ్చాడు.

మేజర్ సాకర్ లీగ్లో మెస్సీ ఇంటర్ మియామి తరఫున శుక్రవారం తొలి మ్యాచ్ ఆడనున్నాడు. నిరుడు అర్జెంటీనాకు వరల్ కప్ అందించిన మెస్సీపై మియామి క్లబ్ భారీ ఆశలే పెట్టుకుంది. మరి ఈ స్టార్ ఆటగాడు ఏ మేరకు రాణిస్తాడు? అనేది ఆసక్తిగా మారింది.

ఎమోషనల్ అయిన మెస్సీ

అనసూయ లేటెస్ట్ పిక్స్ వైరల్

హాట్ ఫోజులతో యువతని చిత్తు చేస్తూనే ఉంది అనసూయ భరధ్వాజ్. సోషల్ మీడియాలో అనసూయ భరధ్వాజ్ గ్లామర్ షో తాలూకు ఫోజులు ప్రస్తుతం వైరల్గా మారాయి. బ్లాక్ ట్రెండీ వేర్‌లో అనసూయ పరువాలు వడ్డించింది. కురచ బట్టలు ధరించి హాట్ సిట్టింగ్ ఫోజుల్లో టెంప్ట్ చేసింది అనసూయ. దీంతో అనసూయ క్లీవేజ్ షో సూపర్ అంటూ కుర్రాళ్ళు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఈ మధ్య అనసూయ స్కిన్ షో చేస్తూ ఫాలోవర్స్‌ని పెంచుకుంటుంది. బుల్లితెర నుంచి వెండితెర మీదికి ఎంట్రీ ఇచ్చి మంచి డిమాండ్ సంపాదించింది యాంకర్ అనసూయ. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీ అయిపోయింది ఈ బ్యూటీ. చాలా ఆఫర్లు వచ్చినా ఆచితూచి పాత్రల్ని ఎంచుకుంటోంది. ప్రధానంగా లేడీ ఒరియెంటెడ్ కథల్ని, తనకంటూ ప్రత్యేకత కథలో ప్రాధాన్యం కలిగి ఉన్న పాత్రల్ని మాత్రమే చూజ్ చేసుకుంటూ వస్తోంది.

మనం సినిమా
manamcinema

పవన్ 'బ్రో' ప్రీ రిలీజ్ ఈవెంట్ అప్పుడే



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ - మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ నటిస్తున్న డివోషనల్ ఎంటర్టైనర్ చిత్రం బ్రో ది అవతార్. వెర్సటైల్ నటుడు, దర్శకుడు సముద్రఖని తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై మేకర్స్ ఎప్పటికప్పుడు ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ ఇస్తున్నారు. అయితే, థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం జూలై 28, 2023న థియేటర్లలోకి రానుంది. కాగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ-రిలీజ్ ఈవెంట్‌ను జూలై 25, 2023న జరుగుతుందని ఊహాగానాలు ఉన్నాయి. త్వరలోనే మేకర్స్ నుండి ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఇక ఈ చిత్రానికి పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పటికే బ్రో కి గుడ్ రెస్పాన్స్ వచ్చింది. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా త్రివిక్రమ్ మాటలు స్క్రీన్‌ప్లేని అందిస్తున్నారు. హీరోయిన్ పాత్రలో ప్రియా ప్రకాష్ వారియర్తో పాటు, ఈ చిత్రంలో కేతిక శర్మ కూడా నటించారు.

సైంధవ్ మిషన్‌లో గాయత్రి ఎవరు..?

సస్పెన్స్‌తో నయా అప్‌డేట్



టాలీవుడ్ స్టార్ హీరో వెంకటేశ్ నటిస్తున్న తాజా చిత్రం సైంధవ్. యాక్షన్ థ్రిల్లర్ జోనర్లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి 'హిట్' ఫేమ్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నాడు. వెంకట్ బోయనపల్లి నిర్మాత. వెంకటేష్ నటిస్తున్న 75వ చిత్రమిది కావడం విశేషం. ఆయన కెరీర్లో అత్యధిక బడ్జెట్తో భారీ యాక్షన్ హంగులతో రూపొందిస్తున్నారు. అయితే తాజాగా ఈ చిత్రం నుంచి ఇంట్రెస్టింగ్ అప్డేట్ని మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాలోని కీలకమైన గాయత్రి పాత్రకు సంబంధించిన పోస్టర్ను మేకర్స్ విడుదల చేశారు. సైంధవ్ యొక్క హృదయాన్ని కలవండి సైంధవ్లో గాయత్రి పాపగా (బేబీ సారా)ను పరిచయం చేస్తున్నానంటూ విక్టరీ వెంకటేష్ ట్విట్టర్లో రాసుకొచ్చారు. వెంకీతో పాటు సారా నటించిన పోస్టర్ను కూడా మేకర్స్ విడుదల చేశారు. కాగా ఈ పోస్టర్ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది.

వైష్ణవి మైండ్‌లో ఫిక్సైంది..

ఇంటిమేట్ సన్నివేశాల్లో నటించడం... ఘాడమైన పెదవి ముద్దు సన్నివేశాలో నటించడం అన్నది పరాయి రాష్ట్ర భామలకే చెల్లిందని ఓ లెక్క ఉంది. ఇలాంటి సన్నివేశాల్లో ఢిల్లీ.. ముంబై బ్యూటీలు.. బెంగుళూరు భామలో ఎక్కువగా కనిపిస్తుంటారు. డైరెక్టర్లకు కూడా వాళ్లు అయితే కంఫర్ట్ బుల్ గా ఉంటుందని తమ పాత్రలకి వాళ్లనే ఏరికోరి మరీ తెస్తుంటారు. తాజాగా తెలుగు అమ్మాయి వాళ్లకి ఏ మాత్రం తీసిపోకుండా నటించి ఇప్పుడు నెట్టింట సంచలనమవుతోంది. ఆమె 'బేబి' హీరోయిన్ వైష్ణవి చైతన్య. కొన్నేళ్ల పాటు అవకాశాలు కోసం పోరాటం చేయగా బేబి సినిమాలో నటించే అవకాశం అందుకుంది. రాకరాక వచ్చిన అవకాశం తన ట్యాలెంట్ చూపించాలని డిసైడ్ అయింది. ఆ రకంగా ముందుకెళ్లి సక్సెస్ అయింది. ఇటీవలే రిలీజ్ అయిన సినిమా యువతలో హాట్ టాపిక్గా మారిన సంగతి తెలిసిందే. అమ్మడి రొమాంటిక్ పెర్ఫార్మెన్స్‌కి కుర్రాళ్లంతా ఫిదా అవుతున్నారు. ఇంటిమేట్ సన్నివేశాల్లో ఇలా నటించింది తెలుగు అమ్మాయేనా? అని చర్చించుకునే రేంజ్‌లో నెట్టింట సహా మీడియాలోనూ చర్చ కొచ్చింది. ఈ విషయాన్ని నేరుగా వైష్ణవిని ఓ పాత్రికేయుడు అడిగితే ..ఆమెకి ఎలాంటి సమాధానం చెప్పాలో అర్థం కాలేదు. దీంతో దర్శకుడుకి కూడా ఎలాంటి రియాక్ట్ అవ్వాలో అర్థం కాక.. అలాంటివి అడగొద్దు అంటూ స్కిప్ కొట్టాడు. తాజాగా వైష్ణవి మరో ఇంటర్వ్యూలో ఈ బోల్ సీన్స్‌పై బేబి ఓపెన్ అయింది. 'రొమాన్స్.. లిప్ లాక్ సీన్లలో నటించడం చాలా కష్టం. కానీ బేబీ టీమ్ నన్ను కంఫర్ట్‌గా చూసుకుంది. ఆ సీన్ చేసే రోజు సెట్‌లో తక్కువ మంది ఉండేలా జాగ్రత్తపడ్డారు. బోల్ సీన్స్ చేసే సమయంలో విరాజ్ అశ్విన్ కూడా సాయపడ్డాడు. సినిమా కోసం ఇంత వరకూ చాలా సీన్లు చేశాం. ఇది కూడా అలాంటిదే అనుకో.. జస్ట్ మనం నటిస్తున్నామంతే అన్నాడు. నేను అలాగే ఆలోచించాను. సినిమా చూశాక ఇంట్లో వాళ్లూ కూడా అలాగే ఆలోచించారు. సినిమాను పూర్తిగా చూసిన తర్వాత ఆ లిప్‌లాక్ బోల్ సీన్స్ గుర్తుండవు. అంతకు మించిన భావోద్వేగాలు సినిమాలో ఉన్నాయి' అని తెలిపింది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.